News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 02 | సంచిక :198 | ఖమ్మం | మంగళవారం , సెప్టెంబర్ 3, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad





# అండగా నిలిచేందుకే వచ్చా...

హైదరాబాద్: అకాల వర్షాలు, వరదలతో నష్టపోయిన వారికి అండగా నిలిచేందుకే వచ్చానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించేందుకు ముఖ్యమంత్రి సోమవారం ఉదయం హైదరాబాద్ నుంచి బయలుదేరి తొలుత సూర్యాపేట జిల్లాకు చేరుకున్నారు. వరద నష్టాలపై మోతెలో సమీక్షించారు. అనంతరం ఖమ్మం జిల్లాకు చేరుకున్నారు. నాయకన్ గూడెం వద్ద పాలేరు కాలువ పొంగి రహదారి తెగిపోవడంతో దానిని పరిశీలించారు. అనంతరం పాలేరు ఎడమ కాలువ గండి పడడంతో దానిని పరిశీలించారు. అక్కడి నుంచి ఖమ్మం చేరుకున్నారు. మున్నేరు వరదతో మునిగి తీవ్రంగా నష్టపోయిన పోలేపల్లి, పెద్ద తండా, బొక్కలగడ్డ కాలనీలను పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లలోకి వెళ్లి పరిశీలించారు. బాధితులతో మాట్లాడి వారిని ఓదార్చారు. అనంతరం ఖమ్మం కలెక్టరేట్‌లో సమీక్ష నిర్వహించారు...

భారీ వర్షాలతో ఉమ్మడి ఖమ్మం, వరంగల్, నల్గొండ జిల్లాలకు తీవ్ర నష్టం వాటిల్లిందని, 16 మంది ప్రాణాలు కోల్పోయారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. లక్షల ఎకరాల్లో పంట నష్టం వాటిల్లిందని, రహదారులు, కాలువలు, చెరువులకు గండ్లు పడడంతో పాటు విద్యుత్ సబ్‌స్టేషన్లు, విద్యుత్ స్తంభాలు దెబ్బతిన్నాయని... ప్రాథమికంగా రూ.5,438 కోట్ల ఆస్తి నష్టం వాటిలినట్లు అంచనా వేశామని తెలిపారు. ఇది ప్రాథమిక అంచనా మాత్రమేనని, ఇంకా వర్షాలు కురుస్తున్నాయని, ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్ జిల్లాల్లోనూ వర్షాలు పడుతున్నాయని సమాచారం అందిందన్నారు. ప్రస్తుతం అధికార యంత్రాంగమంతా సహాయక చర్యల్లో నిమగ్నమైందని.. కొద్దిగా తెరిపి ఇవ్వగానే పూర్తి స్థాయి నష్టం అంచనాలు వేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు.

వివరాలు 2లో..

## కంటిపై కునుకు లేకుండా...

రెండు రోజుల క్రితం వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, డీజీపీ, డిజాస్టర్ రెస్పాన్స్ కమిషనర్, కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నానని, కంటిపై కునుకు లేకుండా పర్యవేక్షణ చేస్తున్నానని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ప్రభుత్వం అండగా ఉందనే విశ్వాసం బాధితులకు కల్పించేందుకు స్వయంగా వచ్చానని ముఖ్యమంత్రి అన్నారు. ప్రజలు బాధతో ఉన్నారని ఈ సమయంలో పర్యటనకు వద్దని కొందరు సూచించారని, ప్రజలు బాధలో ఉన్నప్పుడే అండగా ఉండాలని, సంతోషంలో ఉన్నప్పుడు అవసరం లేదని చెప్పి తాను వచ్చానని చెప్పారు.. మున్నేరు వరద బాధితుల ఇళ్లను, వారిని చూసినప్పుడు కలిగిన నష్టాన్ని మాటల్లో చెప్పలేమని, తమకు ఊహ వచ్చిన తర్వాత ఇంత వర్షాన్ని, వరదను చూడలేదని 70-80 ఏళ్ల వృద్ధులు చెప్పారని సీఎం తెలిపారు. వాళ్లకు ప్రభుత్వం ఎంత చేసినా తక్కువేనని, ఇంట్లో టీవీ, ఫ్రిజ్‌తో సహా బియ్యం, పప్పులు, ఉప్పులు మొత్తం కోల్పోయారని, వారికి తక్షణ ఉపశమనం కింద రూ.పది వేల చొప్పున అందజేయాలని అధికారులను ఆదేశించామన్నారు.

- ప్రాథమిక నష్ట అంచనా వ్యయం రూ.5,438 కోట్లు
- భారీ వర్షాలతో 16 మంది ప్రాణాలు కోల్పోయారు..
- మంత్రులు, అధికారులు బాగా పని చేశారు..
- ప్రతిపక్ష నేత మౌన ముద్ర ఎందుకు...?
- దోచుకున్న సొమ్ములో రూ.వెయ్యో.. రూ.2 వేల కోట్లో బాధితులకు సహాయం చేయండి
- మాకు రాజకీయ ప్రయోజనాలు ముఖ్యం కాదు...
- వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు బాధితులను ఆదుకోవాలి..
- ఖమ్మంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
- ఖమ్మంలో పలు కాలనీల్లో పర్యటించి బాధితులకు ఓదార్పు

## కవితకు బెయిల్‌పై పోస్టులు...
## రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు

- కవితకు బెయిల్ రావడంపై కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టులు
- బెయిల్ వచ్చిందా? ఇచ్చారా? అంటూ పోస్టులు
- ఈ పోస్టులపై వివరణ ఇవ్వాలంటూ రేవంత్‌కు నోటీసులు



తెలంగాణ ముఖ్యమంత్రి, టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. కవితకు బెయిల్ వచ్చిన సందర్భం గా కాంగ్రెస్ సోషల్ మీడి యా పోస్టులపై వివరణ ఇవ్వాలని

వివరాలు 2లో..

## ఈ క్రిమినల్స్ గండ్లు కొడతారని
## గట్టుపై పెట్రోలింగ్ పెట్టాం




- బాధితులందర్నీ ఆదుకున్నాకే కదులుతా
- విపత్తులో ఎలా పనిచేయాలో మాకు చెబుతావా జగన్?
- నాడు రెడ్‌కార్పెట్ వేసుకొని తిరిగావు.. నేడు తప్పక బురదలో దిగావు
- ఎలా సీఎం అయ్యావో అర్థం కావడం లేదు
- మా ఇంటిని కాపాడుకోవడానికి బుడమేరుకు నీరు పంపానంటారా?
- అమరావతిపై పనిగట్టుకొని విషప్రచారం
- వైకాపా అధినేత తీరుపై చంద్రబాబు ధ్వజం

వివరాలు 2లో..

'జగన్ అధికారంలో ఉన్నప్పుడు ఒక్కరోజైనా ఫీల్డ్‌కు వచ్చారా? ఓసారి వరద ప్రాంతాల్లో రెడ్‌కార్పెట్‌పై సందర్శించారు. ఇప్పుడు విధిలేక బురదలో దిగారు. బుడమేరు డ్రైన్‌కు గండ్లు పడ్డాయని వాళ్లకు తెలియదు. దీనికి గేట్లు ఉన్నాయని ఆయన

## ఏపీ, తెలంగాణలను
## ఆదుకుంటాం



- తెలుగు రాష్ట్రాలను అతలాకుతలం చేస్తున్న భారీ వర్షాలు
- వాగులు, వంకలు, జనావాసాలు అనే తేడా లేకుండా మొత్తం జలమయం
- కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందన్న ప్రధాని

వివరాలు 2లో..

## విజయవాడ-హైదరాబాద్ రహదారిపై
## రాకపోకల పునరుద్ధరణ

ఐతవరం వద్ద విజయవాడ వైపు వెళ్తున్న వాహనాలు



ఎన్టీఆర్ జిల్లా నందిగామ మండలం ఐతవరం వద్ద జాతీయ రహదారిపై మునేరుకు వరద తగ్గడంతో సోమవారం రాత్రి ఏడు గంటలకు వాహనాలు, జనం రాకపోకలకు అనుమతిచ్చారు. మునేరు ఉప్పొంగటంతో హైవేపై వరద నీరు ఉధృతంగా ప్రవహించింది. దీంతో ఆదివారం మధ్యాహ్నం ఒంటి గంటకు ఇక్కడ రాకపోకలను

వివరాలు 2లో..

## ఇవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చిన వరదలు



- విజయవాడ సింగ్ నగర్ లో పర్యటించిన జగన్
- వరద బాధితులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని వెల్లడి
- ప్రభుత్వం నుంచి పైసా సాయం అందలేదని విమర్శలు
- వాతావరణ శాఖ హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని ఆరోపణ

ఇడుపులపాయలో వైఎస్సార్ కు నివాళులు అర్పించిన అనంతరం వైసీపీ అధ్యక్షుడు జగన్ విజయవాడ వచ్చారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి, ప్రజలతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన కూటమి ప్రభుత్వంపై ధ్వజమెత్తారు.

వివరాలు 2లో..

## ఇంట్లో వరద నీరు... చూస్తుంటే
## గుండె తరుక్కుపోతోంది

- వరద విలయతాండవం సృష్టించిందన్న హరీశ్ రావు
- ప్రభుత్వం కొంతకాలం కూల్చివేతలు, శుష్క రాజకీయాలు ఆపేయాలని హితవు
- బాధితులను ఆదుకోవడంపై దృష్టి సారించాలని హితవు



భారీ వర్షాల కారణంగా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సహాయక చర్యల కోసం ఎదురు చూస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. "ఇంట్లో వరద నీరు... కంట్లో ఎడతెగని కన్నీరు... ఈ వరద సృష్టించిన విలయాన్ని చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది" అంటూ హరీశ్ రావు ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు.వర్షాలతో ప్రజలు ఇబ్బందిపడుతున్నందున... ప్రభుత్వం కొంతకాలం శుష్క రాజకీయాలు,

వివరాలు 2లో..

## ఇల్లు కూలిపోయన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ..

వరద బాధితులకు రూ. 10 వేల తక్షణ సాయం: సీఎం రేవంత్



భారీ వర్షాలకు ఇల్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇళ్ళు కట్టిస్తామన్నారు సీఎం రేవంత్ రెడ్డి. మృతులకు ఒక్కొక్కరికి రూ. 5 లక్షల ఎక్స్ గ్రేషియా, పశువులు చనిపోతే 50వేలు ఇస్తామన్నారు. సూర్యపేట జిల్లాలో వరదలు, వర్షాలపై అధికారులు, మంత్రులతో సీఎం రేవంత్ రెడ్డి రివ్యూ చేశారు. జిల్లాలో 20 వేల ఎకరాల్లో వరి పత్తి పంటలకు నష్టం వాటిల్లిందని..

వివరాలు 2లో..

# అండగా నిలిచేందుకే వచ్చా....






**విదేశాల్లో ఎంజాయ్ చేయండి... విమర్శలు మానండి...**

తమకు ప్రజల ప్రయోజనాలే ముఖ్యమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. వర్షాలు ప్రారంభమైన దగ్గరి నుంచి మంత్రులు, అధికారులు తాను ఊహించన దానికన్నా అద్భుతంగా పని చేస్తున్నారని ముఖ్యమంత్రి తెలిపారు. ముఖ్యంగా ఖమ్మం జిల్లాలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అర్థ రాత్రి దాటినా క్షేత్ర స్థాయిలో ఉన్నారని కితాబునిచ్చారు. మంత్రి ఉత్తమ్ ఢిల్లీ నుంచి హుటాహుటిన వచ్చి సహాయక చర్యల్లో పాల్గొన్నారని తెలిపారు. పొరుగు రాష్ట్రంలో ప్రతిపక్ష నేతలు, తమ పార్టీకి చెందిన షర్మిల వర్ష ప్రభావిత ప్రాంతాల్లో

ప్రజల్లోకి వెళుతున్నారని, ఇంతటి విపత్కర పరిస్థితుల్లో ప్రధాన ప్రతిపక్ష నేత కేసీఆర్ ఫాం హౌస్‌లో విశ్రాంతి తీసుకుంటూ మౌన ముద్రలో ఉన్నారని, కేటీఆర్ స్నేహితులతో కలిసి అమెరికాలో ఎంజాయ్ చేస్తున్నారని విమర్శించారు. కేటీఆర్ అమెరికాలో స్నేహితులతో ఎంజాయ్ చేస్తూ క్షేత్రంలో ఉన్న తమ మంత్రులపై విమర్శలు చేయడం మానుకోవాలని ముఖ్యమంత్రి హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం జాతీయ విపత్తుగా ప్రకటించాలని, ప్రధానమంత్రి మోదీ రాష్ట్రంలో పర్యటించాలని తాను కోరానని, ప్రధాన ప్రతిపక్షం ఎందుకు కేంద్రాన్ని ఆ విషయం కోరదని ముఖ్యమంత్రి ప్రశ్నించారు.

**కల్వకుంట్ల కుటుంబం చిల్లిగవ్వ ఇవ్వదు...**

రాష్ట్రంలో వరద కష్టాలకు చలించి మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు కొంత సహాయం ప్రకటించారని, రూ.లక్షల కోట్లు సంపాదించిన కల్వకుంట్ల కుటుంబం మాత్రం చిల్లి గవ్వ సహాయం చేయరని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విమర్శించారు. రూ.వెయ్యి కోట్లో.. రూ.2 వేల కోట్లో వరద సహాయ కింద ప్రకటించి తమ పాపాలకు ప్రాయాశ్చితం చేసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు...

**తీరు మార్చుకోకపోతే కష్టం...**

వరదలతో అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులు శుభ్రత చర్యలు చేపట్టాలని, వైద్యారోగ్య శాఖాధికారులు మందులు అందుబాటులో ఉంచుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు. చనిపోయిన వారి కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం, ఎకరా పంట నష్టానికి రూ.పది వేలు, పాడి పశువులకు రూ.50 వేలు, మేకలు, గొర్రెలు చనిపోతే రూ.5 వేల చొప్పున పరిహారం అందజేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. ప్రతి శాఖలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, సమన్వయంతో ముందుకు సాగాలని ముఖ్యమంత్రి సూచించారు.

పని చేయని ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని కలెక్టర్లను ఆదేశించారు. ప్రజలను ఆదుకోవడం ప్రభుత్వ బాధ్యతని, తాము ఆ విధులు నిర్వహిస్తున్నామని, అయినప్పటికీ వ్యాపార, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కూడా ముందుకు వచ్చి బాధితులను ఆదుకోవాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు. మీడియా కూడా నిజమైన సమస్యలను వెలికితీసి చూపాలని ముఖ్యమంత్రి కోరారు. కొన్ని పార్టీలకు చెందిన పత్రికలు, టీవీలు తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, వాటిని మీడియా అని తాము అనుకోవడం లేదన్నారు. వారు తీరుమార్చుకోవాలని లేకుంటే, శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో తీర్పులే వారి పార్టీలకు భవిష్యత్‌లో పునరావృతమవుతాయని ముఖ్యమంత్రి హెచ్చరించారు. సమీక్షలోఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ఎంపీ రఘురాంరెడ్డి, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్యేలు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు..

# ఈ క్రిమినల్స్ గండ్లు కొడతారని గట్టుపై పెట్రోలింగ్ పెట్టాం

- మొదటి పేజి తరువాయి

మాట్లాడతారు. ఆయనెలా సీఎం అయ్యారో అర్థం కావడం లేదు. మా ఇల్లు కాపాడుకోవడానికి బుడమేరుకు నీరు పంపామంటారా? ఎంత అజ్ఞానం? ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారని అనుకుంటున్నారా? ఇదేం చెత్త రాజకీయాలు? పేదలకు ఇబ్బందులున్నప్పుడు వెకిలిగా మాట్లాడుతున్నారు. వాళ్లే నేరాలు చేసి, వేరే వారిపై వేసి రాజకీయ లబ్ధి పొందాలని చూస్తారు! తుపాను సాయం, విపత్తును ఎదుర్కోవడంపై మాట్లాడే అర్హత జగన్‌కు ఉందా?' అని వైకాపా అధినేత జగన్‌పై సీఎం చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు.

**బోట్లు ఢీకొనడంపై అనుమానాలు?**

'కొందరు క్రిమినల్స్ రాష్ట్ర రాజకీయాల్లో ఉంటే ప్రజలకు రోజూ అనుమానాలు వస్తాయి. రెండు బోట్లు కొట్టుకొచ్చి ప్రకాశం బ్యారేజీని ఢీకొన్నాయి. ఓ విధంగా అది ప్రమాదమే. దీనిలో కుట్ర ఉందని చాలామంది అనుమానిస్తున్నారు. వివేకాను హత్యచేసి గుండెపోటు అని చెప్పినవారు ఇలా కూడా చేయొచ్చేమో? రేపల్లె వద్ద బండ్‌కు ఈ క్రిమినల్స్ గండ్లు పెడతారనే అనుమానంతో పోలీస్ పెట్రోలింగ్‌ను ఏర్పాటుచేశాం. అమరావతి మునిగిపోయిందంటూ వైకాపా, నీలిమీడియా పనిగట్టుకొని విష ప్రచారం చేస్తోంది. నా 45 ఏళ్ల రాజకీయ జీవితంలో ఇంత పనికిమాలిన పార్టీని ఎప్పుడూ చూడలేదు' అని చంద్రబాబు వ్యాఖ్యానించారు. గత వైకాపా హయాంలో బుడమేరుకు పడ్డ గండ్లు పూడ్చకపోవటం వల్లే భారీ వర్షాలకు కట్టలు తెగి అజిత్‌సింగ్‌నగర్ ప్రాంతాన్ని పూర్తిగా ముంచేసిందని తెలిపారు. 'గుడ్లవల్లేరు కళాశాల విషయంలోనూ ఇదే తరహా రాజకీయాలా? 300 వీడియోలు ఉన్నాయా? ఎవరు చెప్పారు మీకు? దీనిపై దేశమంతా ప్రచారం చేస్తారా? ఆడబిడ్డల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టాలని చూస్తున్నారు. ఆ పార్టీలో ఆడబిడ్డల పట్ల ఎలా ప్రవర్తించే నేతలున్నారో చూస్తున్నాం. గుడ్లవల్లేరు విషయంలో ఫోరెన్సిక్ నిపుణులను రప్పించి కేసు విచారణ కొనసాగిస్తాం. తప్పు చేశారని తెలిస్తే ఎంత పెద్దవారైనా వదిలిపెట్టం' అని చంద్రబాబు హెచ్చరించారు.

**చివరి ప్రాంతాలకు సాయం అందించలేకపోవటం బాధగా ఉంది**

రెండు రోజులుగా ఎన్ని రకాలుగా ప్రయత్నించినప్పటికీ ముంపు ప్రాంతాల చివరన ఉన్న వారికి ఆహార పొట్లాలను అందించలేకపోవటం చాలా బాధాకరంగా ఉందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. పంపిణీ చేస్తున్న ఆహార పొట్లాలన్నీ ప్రారంభంలో ఉన్న ముంపు బాధితులు తీసుకుంటుండటంతో అవి చివరి వరకూ చేరవేయలేని పరిస్థితి నెలకొందని వాపోయారు. వరద సహాయక చర్యలపై మంత్రులు, ఉన్నతాధికారులతో సమీక్షించాక అర్ధరాత్రి 11.30 గంటల సమయంలో చంద్రబాబు విలేకరులతో మాట్లాడారు. 'నేను వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటిస్తున్నప్పుడు ఓ వ్యక్తి ఏడాది వయసున్న బాబును పట్టుకుని బయటకొచ్చారు.. సార్.. ఈ బాబు ప్రాణాల్ని కాపాడుకోవటానికి ఇంట్లో నా భార్యను వదిలేసి బయటకొచ్చా. ఫలానా చోట నా భార్య ఉన్నారు. ఆమె ప్రాణాలు మీరే కాపాడాలంటూ వేడుకోవటం ఎంతో బాధ కలిగించింది. ఓ వృద్ధ దంపతులు వరద నీటిలో తడిసిపోయి నిస్సహాయ స్థితిలో ఉండటం కలిచివేసింది..' అని చంద్రబాబు అన్నారు. సింగ్‌నగర్ ప్రాంతంలో వరద తగ్గుముఖం పడుతోందని, ఇప్పటికే అడుగున్నర తగ్గిందని వెల్లడించారు. 'ఈ కష్టకాలంలో అధికార యంత్రాంగం సేవల్లో ఏ మాత్రం అశ్రద్ధ వహించొద్దు. రాబోయే మూడు రోజులు యంత్రాంగమంతా సమర్థంగా పనిచేయాలి. బాధితులు భావోద్వేగానికి గురైనా సముదాయించి ఆదుకోవాలి. వరద తగ్గాక పారిశుద్ధ్యం మెరుగుపరిచి పునరావాసం కల్పించాలి. బాధితులందర్నీ ఆదుకున్నాకే ఇక్కడినుంచి కదులుతా' అని పేర్కొన్నారు.

**32 డివిజన్లకు ఇన్‌ఛార్జులుగా సీనియర్ ఐఏఎస్‌లు**

'వరద ప్రభావిత 32 డివిజన్‌లకు ఇన్‌ఛార్జులుగా 32 మంది సీనియర్ ఐఏఎస్ అధికారులను నియమించాం. మొత్తం 179 వార్డు, గ్రామ వార్డు సచివాలయాల పరిధిలో ముంపు ఉంది. ప్రతి ఒక్క సచివాలయానికి ఒక గ్రూపు-2 స్థాయి అధికారికి బాధ్యతలిచ్చాం. ఆయా ప్రాంతాల్లో సహాయ చర్యలు చేపట్టేందుకు బోట్లు, ట్రాక్టర్లు వంటివి వారికి అందుబాటులో ఉంచాం. ప్రతి ఒక్క బోటులో ఆక్టోపస్, గ్రేహౌండ్స్ కానిస్టేబుళ్లను ఉంచుతున్నాం. ఆహారపొట్లాలు అందజేసేందుకు ఆరు హెలికాప్టర్లను సిద్ధం చేశాం. 7-8 డ్రోన్ల ద్వారా ప్రయోగాత్మకంగా 10 వేల మందికి ఆహార పొట్లాలు అందించగలిగాం. మంగళవారం నాటికి 30-35 డ్రోన్లను అందుబాటులోకి తెస్తాం' అని చంద్రబాబు తెలిపారు.

**రూ.కోటి విరాళమిచ్చిన శ్రీనివాస్**

విజయవాడలోని వరద బాధితులకు సాయంగా రూ.కోటి విరాళం చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేస్తున్న ఎన్ఆర్ఐ గుత్తికొండ శ్రీనివాస్..

ఫ్లోరిడాకు చెందిన ఎన్ఆర్ఐ గుత్తికొండ శ్రీనివాస్.. విజయవాడలోని వరద బాధితులకు సాయంగా రూ.కోటి విరాళం చెక్కును సీఎం చంద్రబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ శ్రీనివాస్‌ను ఆదర్శంగా తీసుకొని రాష్ట్రం, దేశంలో ఉన్నవారంతా తోచినంత సాయం అందించాలని కోరారు.

## ఇల్లు కూలిపోయన వారికి ఇందిరమ్మ ఇళ్ళు ..

- మొదటి పేజి తరువాయి

ప్రతీ రైతుకు ఎకరాకు రూ. 10వేల చొప్పున పంట నష్ట పరిహారం అందిస్తామని చెప్పారు రేవంత్. తక్షణ సాయం కోసం సూర్యాపేట కలెక్టర్ కు రూ. 5 కోట్ల నిధులు మంజూరు చేశారు సీఎం రేవంత్.రాష్ట్రంలో జరిగిన నష్టాల నివారణ కోసం తక్షణ సాయం కింద కేంద్రం 2వేల కోట్లు మంజూరు చేయాలన్నారు. ఈ బాధ్యతను కేంద్రమంత్రులు బండిసంజయ్, కిషన్ రెడ్డి తీసుకోవాలన్నారు రేవంత్. రాజకీయాలకు ఇది సమయం కాదని అందరం కలిసి ప్రజలను ఆదుకుందామని ప్రతిపక్షాలకు పిలుపునిచ్చారు. వరదలపై అమెరికాలో ఒకరు..ట్విట్టర్ లో ఇంకొకరు.. ఫామ్ హౌస్ లో ఉండి మరొకరు బురద రాజకీయాలు చేయొద్దని సూచించారు.

సూర్యాపేట జిల్లాలో అత్యధికంగా 30 సెం మీ వర్షం కురిసిందన్నారు రేవంత్ రెడ్డి. జిల్లాలో ఇద్దరు మృతి చెందగా 21 చెరువులు కట్టలు తెగిపోయాయన్నారు. సాగర్ ఎడమ కాలువకు గండి ప్రభావం

వల్ల 15 గ్రామాల్లో 450 మంది తరలించామన్నారు. 7 పక్కా ఇళ్లు, 33 దెబ్బతిన్న ఇళ్ళు కూలాయన్నారు. విపత్కర సమయంలో అధికారులు చక్కగా పనిచేశారని కొనియాడారు. నల్గొండ, సూర్యాపేట జిల్లాల పరిస్థితులపై సహాయం కోసం ప్రధాని మోడీ, అమిత్ షా, రాహుల్ గాంధీ దృష్టికి తీసుకెళ్ళామన్నారు రేవంత్. ఎన్డీఆర్ఎఫ్ మాదిరిగా రాష్ట్రంలో ఎస్డీ ఆర్ఎఫ్ ఏర్పాటు చేస్తాం.. ఒక్కో బృందంలో 100 మంది ఉండేలా 8 బృందాలకు శిక్షణ ఇచ్చామని తెలిపారు రేవంత్.

## ఇవి ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల వచ్చిన వరదలు

- మొదటి పేజి తరువాయి

ఈ వరద నష్టం వెనుక చంద్రబాబు ప్రభుత్వ నిర్లక్ష్యం ఉందని, వాయుగుండం కారణంగా భారీ వర్షాలు పడతాయని ఈ నెల 28నే వాతావరణ శాఖ చెప్పిందని, కానీ ఆ హెచ్చరికలను చంద్రబాబు సర్కారు పట్టించుకోలేదని జగన్ ఆరోపించారు. ఇవి ప్రభుత్వ అలసత్వం వల్ల వచ్చిన వరదలు అని స్పష్టం చేశారు. వరద బాధితులకు చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.ఎటు చూసినా నీరే కనిపిస్తోందని, బాధితులు ఎక్కడికి వెళ్లాలో తెలియక దిక్కుతోచని స్థితిలో ఉన్నారని... ఒక్కరికి కూడా ప్రభుత్వ ఆర్థిక సాయం అందలేదని మండిపడ్డారు. కనీసం తినడానికి తిండి కూడా లేదని, ఎవరిని కదిలించినా కన్నీరు పెట్టుకుంటున్నారని, వారి కన్నీరు కూటమి ప్రభుత్వానికి కనిపించలేదా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గతంలో ఇంతకంటే భారీ వర్షాలు కురిసినా, వాలంటీరు వ్యవస్థ సాయంతో పరిస్థితులను చక్కదిద్దామని చెప్పారు. ఇవాళ విజయవాడ సింగ్ నగర్ లో పరిస్థితులు దారుణంగా ఉన్నాయని, ప్రభుత్వం అరకొర ఏర్పాట్లు చేస్తే ఎలా సరిపోతాయని జగన్ ప్రశ్నించారు. లక్షల సంఖ్యలో వరద బాధితులు ఉంటే, 6 పునరావాస శిబిరాలు ఎలా సరిపోతాయని నిలదీశారు. విజయవాడలో వరద తీవ్రతను దృష్టిలో ఉంచుకుని చూస్తే, ప్రభుత్వం స్పందించిన తీరు ఏమాత్రం ఆయోదయోగ్యం కాదని విమర్శించారు.

## ఇంట్లో వరద నీరు... చూస్తుంటే గుండె తరుక్కుపోతోంది

- మొదటి పేజి తరువాయి

కూల్చివేతలను ఆపేసి బాధితులను ఆదుకోవడంపై దృష్టి సారించాలని హితవు పలికారు. తక్షణ సహాయ చర్యలు అందడం లేదని ప్రజలు ఆవేదన చెందుతుండటంతో పాటు ఆగ్రహాన్ని కూడా వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు.

ప్రభుత్వం బాధ్యతాయుతంగా మనసుపెట్టి చర్యలు తీసుకోవాలని సూచించారు. బాధితులను అన్ని విధాలుగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సరఫరాను పునరుద్ధరించాల్సిన చోట వేగంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఆహారం, నీటిని అందుబాటులో ఉంచాలని సూచించారు.

ఇప్పటికే తెలంగాణ రాష్ట్రం విషజ్వరాలతో విలవిల్లాడుతోందని, ఇప్పుడు వర్షాలు, వరదల వల్ల విజృంభించే అవకాశాలు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో అన్ని శాఖలు అప్రమత్తం కావాలని విజ్ఞప్తి చేశారు. పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. ప్రతి ఎకరాకు రూ.10 వేల నష్టపరిహారం ఇవ్వాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు.

## ఏపీ, తెలంగాణలను ఆదుకుంటాం

గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలు ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను అతలాకుతలం చేశాయి. వాగులు, వంకలు, నదులు అన్నీ ఏకమయ్యాయి. చాలా ప్రాంతాలలో చెరువులు, జనావాస ప్రాంతాలు అనే తేడా లేకుండా మొత్తం జలమయంగా మారింది. వరద విలయానికి ప్రజాజీవనం స్తంభించింది. విజయవాడ, గుంటూరు నగరాల్లో గత మూడున్నర దశాబ్దాల్లో ఎన్నడూ లేనంతగా బీభత్సమైన వర్షం కురిసింది. ఈ నేపథ్యంలో తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, రేవంత్ రెడ్డిలతో ప్రధాని మోదీ మాట్లాడారు. ఏపీ, తెలంగాణలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సాయం చేస్తుందని చెప్పారు. భారీ వర్షాల నేపథ్యంలో ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్ని కార్యక్రమాలను రద్దు చేసుకుని విజయవాడలోనే మకాం

వేశారు. ఎప్పటికప్పుడు సమీక్ష నిర్వహిస్తూ అధికారులకు మార్గనిర్దేశం చూస్తున్నారు. మంత్రులు, ఇతర ప్రజాప్రతినిధులను క్షేత్ర స్థాయిలో పరుగులు పెట్టిస్తున్నారు. మరోవైపు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈరోజు ఖమ్మం జిల్లాలోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నారు.

## కవితకు బెయిల్‌పై పోస్టులు... రేవంత్ రెడ్డికి సుప్రీంకోర్టు నోటీసులు

- మొదటి పేజి తరువాయి

నోటీసుల్లో పేర్కొంది. న్యాయవ్యవస్థ స్వతంత్రతను కాంగ్రెస్ ప్రశ్నిస్తోందని ఆరోపిస్తూ బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు స్పందించింది.కవితకు సుప్రీంకోర్టు బెయిల్ ఇచ్చిన సందర్భంగా తెలంగాణ కాంగ్రెస్ సోషల్ మీడియా పోస్టులపై సుప్రీంకోర్టు వివరణ అడిగింది. కవిత బెయిల్ అంశంపై సోషల్ మీడియా పోస్టులను సీరియస్‌గా తీసుకుంది. కవితకు బెయిల్ వచ్చిందా? ఇచ్చారా? అంటూ తెలంగాణ కాంగ్రెస్ పోస్ట్ చేసింది. కమలంతో స్నేహం... కవితక్కకు మోక్షం అంటూ పేర్కొంది. తెలంగాణ కాంగ్రెస్ పోస్టులపై వివరణ ఇవ్వాలంటూ పీసీసీ చీఫ్‌గా ఉన్న రేవంత్‌కు ఆదేశాలు జారీ చేసింది. ఆయనకు రెండు వారాల గడువును ఇచ్చింది.

## విజయవాడ-హైదరాబాద్ రహదారిపై రాకపోకల పునరుద్ధరణ

- మొదటి పేజి తరువాయి

నిలిపివేశారు. వరద పూర్తిగా తగ్గుముఖం పట్టడంతో రాకపోకలకు అనుమతించారు. గత 30 గంటలుగా వాహనాలు ఆగిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.

**గరికపాడు వంతెన వద్ద తెగిన జాతీయ రహదారిని పరిశీలిస్తున్న ఎన్‌హెచ్‌ఏఐ అధికారులుగరికిపాడు వద్ద..**

ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలంలోని గరికపాడు పాలేటి వంతెన వద్ద ఆదివారం రాత్రి తెగిపోయిన జాతీయ రహదారిని రెండ్రోజుల్లో పూర్తిస్థాయిలో పునరుద్ధరించేందుకు కృషి చేస్తామని ఎన్‌హెచ్‌ఏఐ ఆర్‌వో శివశంకర్ వెల్లడించారు. సోమవారం మధ్యాహ్నం కోతకు గురైన రహదారిని ఆయన పరిశీలించారు. అంతవరకు పక్కనే ఎడమ వైపు ఉన్న కొత్త వంతెనను వినియోగించేందుకు సాంకేతిక బృందం పరిశీలన చేసింది. వంతెనపై విడతల వారీగా ఇరువైపులా వాహనాలను నడపవచ్చని ఆ బృందం ధ్రువీకరించింది. దీంతో సాయంత్రం 4 గంటల నుంచి గరికపాడు వద్ద ఎడమ వైపు ఉన్న పాలేటి వంతెన పైనుంచి ఇరువైపులా వాహనాల రాకపోకలకు అనుమతించారు. తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, హైవే పోలీస్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడారు.

## తెలుగు రాష్ట్రాల్లో రైల్వే వ్యవస్థ అస్తవ్యస్తం 432 రైళ్లు రద్దు.. 139 దారి మళ్లింపు

- మొదటి పేజి తరువాయి

తెలుగు రాష్ట్రాల్లో రైలు రాకపోకలు దాదాపు బంద్ అయ్యాయి. రెయిన్ ఎఫెక్ట్‌తో దక్షిణ మధ్య రైల్వే శాఖ ఇప్పటి వరకు ఏకంగా 432 రైలు సర్వీసులను రద్దు చేసింది. మరో 139 రైలు సర్వీసులను దారి మళ్లించి.. మరో 13 రైళ్లను పాక్షికంగా రద్దు చేసింది. భారీ వర్షాలు, వరదలు వల్ల కొన్ని ప్రాంతాలు రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో ప్రయాణికుల భద్రతా దృష్ట్యా రైళ్లను క్యాన్సిల్ చేసిటనట్లు తెలిపింది దక్షిణ మధ్య రైల్వే.ప్రమాదానికి గురైన రైల్వే ట్రాక్ మరమత్తు పనులు ఇంకా కొనసాగుతున్నాయని తెలిపింది. మహబూబ్‌బాద్ కేసముద్రం ట్రాక్‌లకు సంబంధించి పనులు సాగుతున్నాయని.. రేపు (మంగళవారం) సాయంత్రం వరకు ఈ రూట్‌లో ఒక ట్రాక్ పనులు పూర్తయ్యే అవకాశం ఉందని.. మరో రెండ్రోజుల్లో ఇంకో ట్రాక్ పనులు పూర్తయ్యే ఛాన్స్ ఉందని అధికారులు అంచనా వేశారు. సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్ అరుణ్ కుమార్ జైన్‌తో పాటు ఉన్నతాధికారులు పనులను అక్కడే ఉండి పనులను పర్యవేక్షిస్తున్నారు.

**రద్దయిన ముఖ్యమైన రైళ్ల వివరాలు:**

లింగంపల్లి - నర్సాపూర్, నాందేడ్ - విశాఖపట్టణం, కాచిగూడ-మిర్యాలగూడ, చెన్నయ్ సెంట్రల్ - చాప్రా, చెన్నయ్ - న్యూఢిల్లీ, సికింద్రాబాద్ - విజయవాడ, సికింద్రాబాద్ - గుంటూరు, లింగంపల్లి - కాకినాడ, మచిలీపట్నం - బీదర్, బీదర్ - మచిలీపట్నం.

**దారి మళ్లించిన ముఖ్యమైన రైళ్లు:**

బొరక్ పూర్ - కోచివలి, అదిలాబాద్ - తిరుపతి, బనారస్ - కన్యాకుమారి, న్యూఢిల్లీ - తిరువనంతపురం, న్యూ ఢిల్లీ - చెన్నయ్, ఇండోర్ - కొచ్చివలి, బల్లర్షా - కాజీపేట - సికింద్రాబాద్ - గుంతకల్ - రేణిగుంట చేరుకుని రెగ్యులర్ రూట్ లో వెళతాయి

## వైయస్సార్ విగ్రహానికి ఘనంగాని వాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు.



సి కె న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాదావత్ హాథిరాం నాయక్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైరా నియోజకవర్గ %శీ% జూలూరుపాడు మండలంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, స్వర్గీయులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఈరోజు జూలూరుపాడు మండల కేంద్రం నందు గల వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించిన కాంగ్రెస్ నాయకులు లేళ్ళ వెంకటరెడ్డి మరియు మండల కాంగ్రెస్ అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్

ఈ కార్యక్రమంలో వెంకన్నపాలెం మాజీ ఎంపిటిసి దుద్దుకూరి మధుసూదన్ రావు, టిపిసిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సోషల్ మీడియా కోఆర్డినేటర్ నవీన్ రాథోడ్, మండల ఓబీసీ సేల్ అధ్యక్షులు గోపు రామకృష్ణ, మండల సేవాదళ్ అధ్యక్షులు వంకుడోత్ కిషన్ నాయక్,పోతురాజు,నాగరాజు,భుఖ్యా అనిల్ నాయక్, ఇల్లంగి సుందర్, కోట కుమార్, మంద దేవేందర్, పత్తిపాటి యోహాన్, రాంశెట్టి నాగేశ్వరావు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సినీ నటుడు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ బర్త్ డే వేడుకలు



సీకే న్యూస్ వేములపల్లి సెప్టెంబర్ 2 :వేములపల్లి మండల కేంద్రంలో సోమవారం సినీ నటులు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా అభిమాన సంఘ సభ్యులు మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ తన అన్న అయినటువంటి చిరంజీవి ప్రోద్బలంతో సినిమా ఇండస్ట్రీ కి వచ్చి తన నటనతో ఎంతో మంది అభిమానులను సంపాదించుకొని తనకంటూ ఒక మార్కుని సంపాదించుకున్నారని తన అభిమాన గలంతో ఈనాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉప మంత్రిగ ఎదిగారని అన్నారు ఈకార్యక్రమంలో

దైద పవన్(పిచ్చయ్య)పుట్టల శ్రీనివాస్,పెదమాం వినోద్,దైదా శ్రీకాంత్,సందీప్,పుట్టల కిరణ్, ప్రవీణ్, సునీల్, అశోక్, సందీప్ మరియు అభిమానులు పాల్గొన్నారు

## మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి, %డ% మాజీ మంత్రి.వర్యులు ముత్యంరెడ్డి వర్ధంతి.వేడుక.చేగుంటలో



సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్ 03 రిపోటర్ (కొండి శ్రీనివాస్ ) మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనహృదయ నేత,సంక్షేమ సారథి,దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతి,మరియు స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి 5వ వర్ధంతి. వేడుకలు గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కలిసి వైయస్ఆర్ చిత్ర పటానికి, మరియు చెరుకు ముత్యం రెడ్డి చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళులర్పించడం జరిగింది

ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ వెంగల్ రావు,మండల్ జనరల్ కొండి శ్రీనివాస్ ముజామిల్,ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు,చౌదరి శ్రీనివాస్, సోమా వెంకటేష్,సీనియర్ నాయకులు, బాలిరెడ్డి, శ్రీకాంత్, నగేష్ గుప్తా, అంజగౌడ్, జగన్ గౌడ్,పరంజ్యోతి, ఉస్సమోద్దీన్, మహేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు....

# మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి

**మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి వర్ధంతివేడుక**

సీ కే న్యూస్ చేగుంటలిసెప్టెంబర్ 03రిపోటర్ (కొండి శ్రీనివాస్ :మహానేతల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు

అక్బర్ పేట భూంపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివర్యులు స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15వ వర్ధంతి మరియు మాజీ మంత్రివర్యులు స్వర్గీయ చెరుకు ముత్యం రెడ్డి 5వ వర్ధంతి సందర్భంగా వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన అక్బర్ పేట భూంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి చాలామంది పేద విద్యార్థులు ఆ పథకం ద్వారా చదువుకొని నేడు మంచి ఉద్యోగాలలో ఉన్నారని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారని తెలిపారు. 108, 104 వాహనాలను తీసుకువచ్చి పేదలకు ప్రభుత్వ వైద్యని మరింత చేరువ చేశారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారికి దక్కుతుందని తెలిపారు. మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి గారు దుబ్బాక నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధిపరిచి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అగ్రగామిగా నిలిపిన ఘనత ముత్యంరెడ్డి గారికి దక్కుతుందని తెలిపారు. కూడవెల్లి వాగు పైన చెక్ డ్యాములు,సబ్ స్టేషన్లు,గోదాములు, బస్ డిపో,మోడల్ బస్ స్టేషన్లు, గ్రామీణ రోడ్లు, మోడల్ స్కూల్స్ , ప్రైమరీ హెల్త్ సెంటర్లు,డ్వాక్రా భవనాలు అనేక రంగాలలో దుబ్బాకను అభివృద్ధి పరిచి దుబ్బాక ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహానేత చెరుకు ముత్యం రెడ్డి గారిని తెలిపారు. ఈ కార్యక్రమంలో.మండల అధ్యక్షులు అక్కపల్లి బాల్ నర్సా గౌడ్,ఉపాధ్యక్షులు ముత్తంగి భూమయ్య,తాజా మాజీ ఎంపిటిసి అబ్బుల ఉమారాణి బాల గౌడ్, తాజా మాజీ సర్పంచ్లు అనసూయ ప్రతాప్, మధు, గుండా శంకర్,మాజీ టెలికాం బోర్డు మెంబర్ పాతూరి శ్రీనివాస్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ దయాకర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొమ్మెర శ్రీధర్, వంజరి మల్లేశం, నరసింహులు, భూంపల్లి భీమ్రావు, షేర్ పల్లి స్వామి, మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కూతురి సుమలత, సేవాదళ్ అధ్యక్షులు పాతూరి భూపాల్ రెడ్డి, ఫిషర్మెన్ అధ్యక్షులు అన్నబోయిన చంద్రశేఖర్,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు కమటం మల్లేశం, వివిధ గ్రామ అధ్యక్షులు ఎల్లన్న గారి సురేందర్ రెడ్డి, పర్స నర్సింలు, గజబింకర్ రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు మారి దుబ్బరాజు, జై సింహా రెడ్డి, లక్ష్మీ నరసవ్వ, రాజు, నరస గౌడ్, కాంతారావు, దయాకర్, పుల్లని ఎల్లయ్య, నాంపల్లి, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



## రాష్ట్రస్థాయి బెంచ్ ప్రెస్ పోటీలలో భద్రాద్రి జిల్లాకు 6 బంగారు పతకాలు,2 కాంస్య పతకాలు.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి.**



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02, ఆగస్టు 31 మరియు సెప్టెంబర్ 1న హైదరాబాదులో జరిగిన తెలంగాణ స్టేట్ బెంచ్ ప్రెస్ ఛాంపియన్షిప్ పోటీల లో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కు 6 బంగారు పతకాలు, 2 కాంస్య పతకాలు, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన వారు జూనియర్స్ విభాగం లో 59 కేజీల విభాగంలో జి నిశాంత్ కు బంగారు పతకం మాస్టర్స్ 1 విభాగంలో 74 కేజీల విభాగంలో ఎస్కే హమీద్ భాషా కు బంగారు పతకం, మాస్టర్స్ 2 విభాగంలో 74 కేజీలు విభాగంలో మహంతి వెంకట కృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్) కు బంగారు పతకం మహిళల జూనియర్స్ విభాగంలో 76 కేజీల విభాగంలో మామిడి భూమిక కు బంగారు పతకం మరియు మణుగూరు కు చెందిన పర్సిక పాండు రాజుకు 53 కేజీల కేటగిరీలో క్లాసిక్ మరియు ఏక్విప్డ్ లలో 2 బంగారు పథకాలు, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన, డాక్టర్ శివరామ కృష్ణ ప్రసాద్ కు మాస్టర్స్ 1 విభాగంలో, 74 కేజీల విభాగంలో కాంస్య పతకం, 66 కేజీలు విభాగం లో కోమండ్ల వేణు కు కాంస్య పతకం, సాధించినట్లు తెలిపారు. ఈ పోటీలలో బంగారు పతకాలు సాధించిన విజేతలకు వచ్చే నెలలో గోవాలో జరిగే జాతీయ స్థాయి బెంచ్ ప్రెస్ పోటీలకు ఎంపిక అవుతారని తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను భద్రాద్రి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి జనరల్ సెక్రటరీ జీవి రామిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు వి మల్లేష్, మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకులు గాదె మాధవరెడ్డి,సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందించారు.

## గోదారి ముంపు ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి సారించాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,రాబోయే రెండు రోజుల్లో ఎగువ నుంచి వచ్చే వరద ఉధృతితో భద్రాచలం వద్ద గోదావరి నీటి మట్టం పెరిగే అవకాశం ఉంటుందని దీన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు, ప్రజలు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రధానంగా అశ్వాపురం, భద్రాచలం, బూర్గంపాడు, చర్ల, దుమ్ముగూడెం, మణుగూరు, పినపాక మండలాల పరిధిలోని లోతట్టు గ్రామాలకు చెందిన ప్రజలు నిరంతరం గోదావరి ఉధృతిని గమనించాలని సూచించారు. అధికారులు ఈ గ్రామాల విషయంలో వెంటనే స్పందిస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటూ తగిన జాగ్రత్త చర్యలను ఎప్పటికప్పుడు చేపట్టాలని ఆదేశించారు. ముంపు ప్రాంత గ్రామాల విషయంలో తీసుకోవలసిన ముందస్తు జాగ్రత్తలను



వెంటనే చేపట్టాలన్నారు. అవసరమైన రెస్క్ టీములు, మర బోట్లు సమకూర్చుకోవాలన్నారు. ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేయాలని సూచించారు. అత్యవసరమైతే వెంటనే పునరావాస కేంద్రాలకు తరలించే విధంగా వాహనాలను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అటు పునరావాస కేంద్రాల్లోనూ ప్రజలకు అవసరమైన నిత్య అవసరాలను సమకూర్చుకోవాలని పేర్కొన్నారు....

## ఎస్పీ చేతుల మీదుగా మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు



పలమనేరు నియోజకవర్గం సెప్టెంబర్ 2 సికె న్యూస్:. విధి నిర్వహణలో ప్రతిభ కనబరిచిన పలమనేరు ఐడి పార్టీ మరియు పోలీసులకు.. ఎస్పీ చేతుల మీదుగా మెడల్స్ ప్రశంసా పత్రాలు అందజేతపలమనేరు నియోజకవర్గం లో, ఐదు మండలాలకు సంబంధించి ,వివిధ పోలీస్ స్టేషన్లలో విధులు నిర్వహిస్తున్నటువంటి ఐదు మంది ఐడి పార్టీ మరియు పోలీసులు, చిన్ని, ప్రకాష్ నాయుడు, అల్లావుద్దీన్, శ్రీనివాసులు నాయుడు, మనోహర్ లకు సోమవారం, చిత్తూరులో, డిజిపి కార్యాలయం ఆదేశాల మేరకు, ఎస్పీ మణికంఠ చందోలు చేతుల మీదుగా, మెడల్స్ మరియు ప్రశంసా పత్రాలు అందజేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, 2021 మరియు 2022 సంవత్సరాలలో, తమ విధి నిర్వహణలో, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన, 13మంది పోలీసులకు, డి.జి.పి. డిస్క్ కమెండేషన్ అవార్డును రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిందన్నారు. ఈ విజయాలు ఇతర పోలీసులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తాయని, మీ శ్రమ, కృషి ఎల్లప్పుడూ గుర్తింపు పొందాలని ఆకాంక్షిస్తున్నా అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణ, కన్విక్షన్ బేస్డ్ పోలీసింగ్, పోక్సో చట్టం అమలు, శాంతిభద్రతల విభాగంలో, ఫ్రెండ్లీ పోలీసింగ్, ముఖ్యమైన కేసుల దర్యాప్తులో, నేర నిరోధక చర్యల్లో, ఆచరణ విధానాల అమలులో మరియు పౌరుల రక్షణలో ఈ పోలీసు అధికారులు అత్యుత్తమ సేవలందించారు. వీరు చేసిన కృషి జిల్లాలో పోలీసు వ్యవస్థలో మార్గదర్శకంగా నిలిచింది. ఈ అవార్డులు వీరి ప్రతిభకు నిదర్శనం మరియు మరిన్ని విజయాలు సాధించడానికి ప్రోత్సాహకంగా ఉండాలి అని ఎస్పీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో ఏ.ఆర్. అడిషనల్ ఎస్పీ నాగేశ్వరరావు,

ఏ.ఆర్. డి.ఎస్పీ లు మహబూబ్ బాష,ఇలియాస్ బాష, ఆర్.ఐ. అడ్మిన్ సుధాకర్, ఆర్.ఐ. %మీూ% భాస్కర్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా %ఖూ%6 టీవీ ఛానల్ అధినేత అఫ్సర్ జన్మదిన వేడుకలు


- షాద్ నగర్ స్థానిక హొటల్ దేవి గ్రాండ్ లో
- పాల్గొన్న స్థానిక నాయకులు తోటి జర్నలిస్టులు



సి కే న్యూస్ : సెప్టెంబర్ 2: షాద్ నగర్ పట్టణంలోని స్థానిక దేవి గ్రాండ్ హొటల్ లో షాద్ నగర్ పట్టణ సీనియర్ జర్నలిస్టు(%ూ6జ%) అఫ్సర్ జన్మదిన వేడుకలు స్థానిక నాయకులు, స్థానిక జర్నలిస్టుల మధ్య ఘనంగా జరిగాయి. తన పుట్టినరోజును పురస్కరించుకొని స్థానిక జర్నలిస్టుల మధ్య ఆఫ్సర్ కేక్ కట్ చేసి సంతోషం వ్యక్తం చేశారు. తోటి మిత్రుని జన్మదిన సందర్భంగా స్థానిక జర్నలిస్టులందరూ ఆఫ్సర్ కు శుభాకాంక్షలు తెలియజేస్తూ తమ మిత్రుత్వాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా తోటి జర్నలిస్టులందరూ ఆఫ్సర్ కలకాలం సంతోషంగా ఉండాలని, మరెన్నో పుట్టినరోజులు జరుపుకోవాలని నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో అష్ట ఐశ్వర్యాలతో తులతూగాలని స్థానిక జర్నలిస్టులందరూ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ నేతలతో పాటు స్థానిక జర్నలిస్టులు అందరూ పాల్గొన్నారు.

## వైయస్ రాజశేఖరరెడ్డి భౌతికంగా దూరమై 15 ఏళ్లు అవుతున్నా ఆ జ్ఞాపకాలు చెరిగిపోలేదు.

**ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.**



సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.రైతు బాంధవుడు, పేదల ఆరోగ్య ప్రదాత, పేద విద్యార్థుల విద్యా ప్రదాత,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 15వ వర్ధంతి సందర్భంగా స్థానిక వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ ,రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ పూలమాలలు వేసి నివాళులర్పించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం వైఎస్సార్ అని దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి మనకు భౌతికంగా దూరమై 15 ఏళ్లు అవుతున్నా ఆ జ్ఞాపకాలు చెరిగిపోలేదు,ఆ రూపం చెదిరిపోలేదన్నారు.

ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు మరియు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ , యువజన విభాగం నాయకులు , కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలు, వరదలు ఉన్నందున బ్రిడ్జిలు,కాజువేలు,కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలి





- జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే.

**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 02:**భారీ వర్షాలు, వరదలు ఉన్నందున బ్రిడ్జిలు, కాజువేలు, కల్వర్టుల వద్ద అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టరు హనుమంత్ కే.జెండగే అధికారులను ఆదేశించారు.సోమవారం నాడు బీబీనగర్ మండలం రుద్రవెల్లి బ్రిడ్జిని ఆయన సందర్శించి మూసీ నది ఉధృతిని పరిశీలించారు.వరదలు ఎక్కువగా ఉన్నందున బ్రిడ్జిపై ఎవరిని అనుమతించవద్దని, చేపల వేటకు మత్స్యకారులను వెళ్లనివ్వవద్దని, బారికేడింగ్ బందోబస్తుతో అప్రమత్తంగా ఉండాలని అధికారులకు సూచించారు.వాగులు,వరద నీరు పొంగి పొర్లుతున్నందున వాటి దగ్గరకు వెళ్లవద్దని ఆయన ఈ సందర్భంగా ప్రజలను కోరారు.ముఖ్యంగా సెల్ఫీలు, ఫోటోగ్రాపులు తీసుకోవద్దని కోరారు.అనంతరం పోచంపల్లి మండలం రామానందతీర్థ ఇనిస్టిట్యూషన్ సందర్శించి వృతి విద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు. కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు.వృతి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలలో వారికి అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు.వెంట బీబీనగర్ తహశీలుదారు శ్రీధర్, పోచంపల్లి తహశీలుదారు బేగంపేట శ్రీకాంత్ రెడ్డి, ఎం.డి.ఓ. భాస్కరరావు, మండల పంచాయితీ అధికారి, తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు

- విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి....
- కే.వెంకటేశ్వర్లు
- లెర్నింగ్ సెంటర్ కో-ఆర్డినేటర్



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 02:**డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం (బీఆర్ఎఓయూ) డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కో- ఆర్డినేటర్ కె. వెంకటేశ్వర్లు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ..బిఏ, బీకాం, బీఎస్సీ లో ప్రవేశానికి ఇంటర్ చదివిన విద్యార్థులు,పదో తరగతి తర్వాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు,ఇంటర్ సర్టిఫికెట్ లేదా సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్ స్కూల్ సోసైటీ విద్యార్హత కలిగిన వారు కూడా అర్హులేనని,అలాగే రెండు సంవత్సరాలు ఐటిఐ చేసిన వారు కూడా అర్హులేనని ఆయన తెలిపారు.విద్యార్హతలు, ఫీజుల వివరాలు వెబ్ సైట్ లో పొందుపర్చామని ఆయన తెలిపారు. డిగ్రీ ద్వితీయ,తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 30 లోపు ట్యూషన్ ఫీజును ఆన్లైన్లో చెల్లించాలని ఆయన కోరారు.పూర్తి సమాచారం కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ అధ్యయన కేంద్రం ఆలేరు సంప్రదించాలని ఆయన కోరారు.

## నూతన చర్చ్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్.

**సీ కే న్యూస్ సత్తుపల్లి ప్రతినిధి మునిర్.**స్థానికంగా నూతనంగా నిర్మించిన సీ ఎస్ ఐ సెయింట్ జేమ్స్ చర్చ్ ప్రారంభోత్సవ ప్రత్యేక ఆరాధనలో సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పాల్గొని ప్రత్యేక ప్రార్థన లో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో సీ ఎస్ ఐ డోర్నకల్ అధ్యక్ష మండల బిషప్ కె పద్మారావు, డోర్నకల్ అధ్యక్ష మండల ఉమెన్స్ ఫెలోషిప్ ప్రెసిడెంట్ కె.విజయకుమారి ,సత్తుపల్లి గ్రూప్ ఛైర్మన్ , సత్తుపల్లి గ్రూప్ ఫాస్టర్స్ తదితరులు పాల్గొన్నారు.



## అంబేద్కర్ డిగ్రీ ప్రవేశాల గడువు సెప్టెంబర్ 30 వరకు పొడిగింపు

- డాక్టర్ గంజి రమేష్
- లెర్నింగ్ సెంటర్ కో-ఆర్డినేటర్



**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 02:**డాక్టర్ బీ ఆర్ అంబేద్కర్ సార్వత్రిక విశ్వ విద్యాలయం (బీఆర్ఎఓయూ) డిగ్రీ కోర్సుల్లో ప్రవేశాలకు గడువును సెప్టెంబర్ 30 వరకు పొడిగించినట్లు భువనగిరి శ్రీ లక్ష్మీనరసింహ డిగ్రీ కళాశాల లెర్నింగ్ సపోర్ట్ సెంటర్ కో- ఆర్డినేటర్ డాక్టర్ గంజి రమేష్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ బిఏ, బీకాం , బీఎస్సీ లో ప్రవేశానికి ఇంటర్ చదివిన విద్యార్థులు, పదో తరగతి తర్వాత రెండేళ్ల ఒకేషనల్ కోర్సులు చేసిన వారు, ఇంటర్ సర్టిఫికెట్ లేదా సమాన స్థాయి కలిగిన నేషనల్ ఓపెన్ స్కూల్ సోసైటీ విద్యార్హత కలిగిన వారు కూడా అర్హులేనని, అలాగే రెండు సంవత్సరాలు ఐటిఐ చేసిన వారు కూడా అర్హులేనని ఆయన తెలిపారు. విద్యార్హతలు, ఫీజుల వివరాలు వెబ్సైట్ లో పొందుపర్చామని ఆయన తెలిపారు. డిగ్రీ ద్వితీయ, తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు సెప్టెంబర్ 30 లోపు ట్యూషన్ ఫీజును ఆన్లైన్లో చెల్లించాలని ఆయన కోరారు. పూర్తి సమాచారం కోసం సెల్ 9000590545 నంబర్ ను సంప్రదించాలని ఆయన కోరారు.

## స్వామి రామానంద తీర్థ ను సందర్శించిన జిల్లా కలెక్టర్





**సి కే న్యూస్ (సంపత్) సెప్టెంబర్ 02:**యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలంలోని స్వామి రామానందతీర్థ ఇనిస్టిట్యూషన్ ను జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే సోమవారం సందర్శించారు .వృతి విద్యా కోర్సులలో శిక్షణ పొందుతున్న విద్యార్థులతో మాట్లాడారు.కోర్సులకు సంబంధించిన అంశాలను వారిని అడిగి తెలుసుకున్నారు.వృతి విద్యా కోర్సులను సద్వినియోగం చేసుకొని నైపుణ్యం సాధించాలని తెలిపారు.విద్యార్థినీ విద్యార్థుల వసతి గృహాలలో వారికి అందిస్తున్న భోజన వసతి సౌకర్యాలను పరిశీలించారు.



కలెక్టర్ వెంట బీబీనగర్ తహసిల్దార్ శ్రీధర్, పోచంపల్లి తహసిల్దార్ శ్రీకాంత్ రెడ్డి, ఎం.పి.డి. ఓ భాస్కరరావు, మండల పంచాయితీ అధికారి, స్వామి రామానంద తీర్థ శిక్షణా అధికారి డాక్టర్ విహారి కృష్ణ, మీడియా ఇంచార్జ్ వై. శ్రీనివాస్ చక్రవర్తి తదితరులు ఉన్నారు.

## వెంగన్నపాలెం మెయిన్ రోడ్డు సెంటర్లో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుట కొరకు

- మండలంలో పలు శాఖల అధికారులకు వినతి పత్రాలు అందించిన అఖిలపక్ష నాయకులు



**సికే న్యూస్ వైరా నియోజకవర్గ ప్రతినిధి బాధావత్ హాథీరాం నాయక్ :**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలం వెంగన్నపాలెం మెయిన్ రోడ్డు సెంటర్లో గల రెవెన్యూ భూమి సర్వేనెంబర్ 264 /అ లో ఉన్న రెండు కుంటల రెవెన్యూ భూమిలో కొంత భూమిని పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించడం కోసం వెంగన్నపాలెం గ్రామపంచాయతీకి కేటాయించగలరు అంటూ ఈరోజు జూలూరుపాడు ఎం.ఆర్.ఓ కి వినతి పత్రం అందించడం జరిగిందని భారతీయ గోర్ బంజారా పోరాట సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు బానోత్ దుర్గాప్రసాద్ బహుజన్ సమాజ్ పార్టీ జూలూరుపాడు మండల అధ్యక్షుడు తంబర్ల నరసింహారావు టిడిపి నాయకులు కారం బాబు బిఎస్పి మండల కార్యదర్శి గార్లపాటి సైదులు తదితరులు కలిసి మెమొరండం అందించారు ఇదే కార్యక్రమంలో ఈ ఎస్ జి నిధుల్లో నుంచి వెంగన్నపాలెం మెయిన్ సెంటర్ నందు పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుట కొరకు నిధులు కేటాయించాలని కోరుతూ మండల ఏపీఓ కి వినతి పత్రం అందించడం జరిగినది అని వారన్నారు ఇదే కార్యక్రమంలో వెంగన్నపాలెం గ్రామం పరిధిలో ఉన్న రెవెన్యూ భూమిలో పబ్లిక్ టాయిలెట్స్ నిర్మించుటకు కృషి చేయగలరు అంటూ మండల ఎంపీడీవో కి వినతి పత్రం అందించడం జరిగిందని నాయకులు తెలియజేశారు

## గణపతి ఉత్సవాలకు అనుమతి తప్పనిసరి.

- భద్రాచలం పట్టణ పోలీస్.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 02,** గణేష్ ఉత్సవాల్లో భాగంగా మండపాల ఏర్పాటుకు అన్ని శాఖల అనుమతి తప్పనిసరిగా ఉండాలని భద్రాచలం పట్టణ పోలీసు వారు ఒక ప్రకటన ద్వారా తెలిపారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాలు జరగకుండా వాటర్ డ్రమ్ములల్లో నీరు, ఇసుక, ఫైర్ ఎక్సటింగిషర్ మండపాల వద్ద ఏర్పాటు చేసుకోవాలి.

మండపాలు ఏర్పాటు చేసే ప్రదేశంలో ఇంటి యజమాని అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి అదే విధంగా రోడ్లపై మండపాలు పెట్టేవారు గ్రామ పంచాయతీ వారి అనుమతి తీసుకోవాలి.

గణేష్ ఉత్సవం కమిటీ మండపాల వద్ద, ఊరేగింపులో ఎటువంటి ఘర్షణలకు పాల్పడకుండా జాగ్రత్తలు పాటించాలి. మహిళల పట్ల మర్యాదగా నడుచుకోవాలి. బలవంతపు చందాలు వసూలు చేయరాదు. మండపాల్లో పూజా కార్యక్రమాలతో పాటు ఎటువంటి ప్రోగ్రామ్స్ అయినప్పటికీ రాత్రి 10 గంటల లోపు ముగించాలి. అన్ని శాఖల అనుమతులు తీసుకొని వాటిని జతపరిచి పట్టణ పోలీస్ స్టేషన్లో సమర్పించాలి.

## నోటరీ నోటిఫికేషన్ను వెంటనే విడుదల చేయాలి.

కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని.




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**కొత్తగూడెం న్యాయ విభాగం నోటరీ న్యాయవాదుల నియామకం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నోటిఫికేషన్ వెంటనే విడుదల చేయాలని కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్య నారాయణ కోరారు. సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణలో దాదాపు 40 వేల మంది న్యాయవాదులు ప్రాక్టీస్ చేస్తున్నారని అందులో దాదాపు మధ్య తరగతి కుటుంబాలకు చెందిన న్యాయవాదులు ఎక్కువ మంది ఉన్నారని వారు పూర్తిగా వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారని తెలిపారు. 2011లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంగా ఉన్నప్పుడు విడుదల చేసిన నోటిఫికేషన్ తర్వాత నేటి వరకు రాష్ట్ర నోటరీ నోటిఫికేషన్ విడుదల చేయలేదని తెలిపారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం జరిగిన ఉద్యమాలు పోరాటాలలో న్యాయ వాదులు అత్యంత చురుకైన పాత్ర పోషించారని, తెలంగాణ కోసం జరిగిన ఉద్యమంలో పాల్గొని అనేక మంది న్యాయ వాదులు ఉద్యమ కేసులు ఎదుర్కొని జైలుకు కూడా వెళ్లారని గుర్తు చేశారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత పాలన వికేంద్రీకరణ జరిగిందని 33 జిల్లాలు అనేక రెవెన్యూ డివిజన్లు, మండలాలు కొత్తగా ఏర్పడ్డాయని తెలిపారు. పెరిగిన జనాభా ప్రాతిపదికన నోటరీ న్యాయ వాదులు లేరని వారి నియామకం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా న్యాయవాదుల సంఖ్య పెరుగుతున్నప్పటికీ ఈ 13 సంవత్సరాల కాలంలో నోటరీ నోటిఫికేషన్ లేక ఒక్క నోటరీ నియామకం కూడా జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెంటనే స్పందించి నోటరీ నోటిఫికేషన్ విడుదల చేసి తెలంగాణ న్యాయవాదులకు భరోసా కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యవర్గ సభ్యులు దూదిపాల రవికుమార్, సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

## నారాయణపురం యూత్ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు..

- ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ నాయకులు రాయల రాము..
- డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులు..





**తల్లాడ సెప్టెంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ మండలంలోని నారాయణపురం గ్రామంలో ఏపీ ఉప ముఖ్యమంత్రి, సినీ నటుడు పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలు సోమవారం నిర్వహించారు. నారాయణపురం యూత్ అధ్యక్షులు సంగసాని హరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వేడుకలకు ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ నాయకులు రాయల రాము, షేక్ కమల్ సాహెబ్ హాజరై ఆయన జన్మదిన వేడుకల కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. తొలుత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ సినీ నటుడుగా, రాజకీయ నాయకుడిగా పవన్ కళ్యాణ్ అనేక పాత్రలు పోషించడం సంతోషకరమన్నారు. ఆయన వేడుకలను అభిమానుల మధ్య జరుపుకోవడం ఆనందంగా ఉందని మీ సందర్భంగా నిర్వాహకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు అయినాల నరసింహారావు, ధూపాటి నాగరాజు, సంఘసాని శ్రీహరి చెన్నూరు నరేష్, కర్ల కంతి రోజాను, చెన్నూరు ప్రసాద్, నార పోగు మధు, దాసరి శీను, చెల్లూరు రామకృష్ణ, కోట వంశీ, కోట మురళి, తడిక మల్ల నాగరాజు, నారా పోగు చింటూ, వంశి, రాజా సాయి, సాయి బాను, బి రాము, ఎస్ కీర్తి, కే నవీన్, లక్ష్మణ్ , సూర్య, సంతోష్ నిశాంత్, పార్థు, ఎస్ ప్రవీణ్ కుమార్, తేజ, చంటి గొడ్ల నరసింహారావు, నవీన్, గోపరాజు, చింటూ, తదితరులు పాల్గొన్నారు.

## చిరస్థాయి ప్రజల గుండెల్లో నిలిచిన మహానేత. వైయస్



**సీ కే చేగుంట సెప్టెంబర్ 03 రిపోటర్ (కొండి శ్రీనివాస్ )** మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వర్ధంతి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు బుడ్డ భాగ్యరాజ్ మాట్లాడుతూ ప్రజల గుండెల్లో చిరస్థాయిలో స్థాయిలో నిలిచిన మహానేత డాక్టర్ రాజశేఖర్ రెడ్డి అని బడుగు బలహీనత వర్గాల ఆశ జ్యోతి రాష్ట్ర ప్రజల అన్నదాతలకు అండ సంక్షేమానికి అభివృద్ధికి చిరునామా ఆరు అయితే ప్రామాణికంగా సంతృప్తి స్థాయిలో పేదలందరికీ సంక్షేమ పలలు అందించిన మహనీయుడు ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా విద్యార్థులకు ఉన్నంత విద్య చదివించిన విద్య దాత ఆరోగ్య శ్రీ పథకంలో నిరుపేదలకు కార్పొరేట్ వైద్యాన్ని అందించిన ప్రాణదాత వంట ఎండిన రైతులకు కల్పించడం ద్వారా వ్యవసాయానికి పండుగలు మార్చిన రైతు బంధువులు జలయజ్ఞం ద్వారా అనేక ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి రాష్ట్రానికి సస్యశ్యామలం చేసిన మహానేత అలాంటి మహా నేత 15 సంవత్సరాలు అయినా చిరస్థాయిలో ప్రజల గుండెల్లో నిలిచి అలాగే ఉన్నారని కొని ఆడారు పారదర్శకమైన పారిశ్రామిక విధానంతో పెట్టుబడులకు వరదతుల చేసి ఉపాధి అవకాశాలను పుష్కలంగా కల్పించిన వైఎస్ఆర్ మూడుపోర్టులు నిర్వహించే ఎగుమతులకు రాష్ట్రానికి కేంద్రంగా మార్చాడు ఐటి మతంలో 56% వృద్ధి సాధించారు ఆర్థిక మద్యం ముప్పును ఎలా ఆదిగమీంచాలో చాటిచెప్పి అభివృద్ధికి సరైన మీద న నిర్వచనం చెప్పారు సంక్షేమ అభివృద్ధి పథకంలో తెలుగు ప్రజల హృదయాల్లో చెరగని జ్ఞాపకం నిలిచిన మహానేత వైయస్సార్ అమలు చేసిన పథకాలను కేంద్రం అనేక రాష్ట్రాలకు చేపట్టే పరిపాలన జోడించి సమయానికి నాంది పలికిన మహానేత వైఎస్ రాజశేఖర్ రెడ్డి

పాలకొల్లు అంటే ఎలా ఉండాలో చాటి చెప్పిన మహానేత

పాదయాత్రలో ఇచ్చిన హామీ మేరకు 2014 మే 14న ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారం చేసిన వేదికపై నుంచి వ్యవసాయానికి ఉచిత విద్యుత్ సరఫరా పాలుపై తొలి సంతకం చేసిన రైతు రాజ్యానికి ప్రవేశాలకు పునాది వేశారు పంటలు పండగ విద్యుత్ చార్జీలు కట్టలేని రైతులపై టీడీపీ సర్కారు రాక్షసింగా బనాయించిన కేసులకు ఒక సంతకంతో ఎత్తివేయడం ద్వారా పాలకులు అంటే ఎలా ఉండాలో చాటి చెప్పారు 1100 కోట్ల వ్యవసాయ విధి బకాలను మాఫీ చేశారు దాదాపు 35 లక్షల పైగా పంపుసెట్లకు ఉచిత విద్యుత్ అందించినారు 400 కోట్లతో మొదలైన వ్యవసాయ విద్యుత్ సబ్సిడీ ఆ తర్వాతే ఏడాదికి 6000 కోట్ల చేసిన ఉచిత విద్యుత్ హామీలపై వెనక్కు తగ్గలేదు వ్యవసాయానికి ఉచిత విద్యుత్ ఇస్తే విద్య విద్యుత్ తీగలపై బట్టలు ఆర్ఎస్కోవాల్సిందని ఎగతాళి చేసిన నేతలు కూడా అధికారం వలువ వచ్చాక పథకానికి కొనసాగించాల్సిన పరిస్థితి కల్పించారు.

# గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి.

- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,**ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ తెలిపారు. సోమవారం ఐడిఓసీ కార్యాలయంలో వినాయక చవితి నవరాత్రి ఉత్సవాల నిర్వహణ, నిమజ్జన ఏర్పాట్లపై రెవెన్యూ, పోలీస్, పంచాయతి రాజ్, అగ్నిమాపక, విద్యుత్, మున్సిపల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి పకడ్బందీ చర్యలు తీసుకావాలని అన్నారు. అన్ని గణేష్ మండపాలను తప్పని సరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని చెప్పారు, వివిధ శాఖల మధ్య సమన్వయం కోసం ముందస్తుగా గణేష్ మండలి నిర్వాహకులు పూర్తి వివరాలు అందించాలని, ఇది ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించడానికి ఉపయోగపడుతుందని తెలిపారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, మండల స్థాయిలో గణేష్ ఉత్సవాల నిర్వహణపై పోలీస్, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ సభ్యులు సమావేశాలు నిర్వహించాలని చెప్పారు. గణేష్ నవరాత్రి ఉత్సవాలు మొదటి రోజు నుండి నిమజ్జనం వరకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా ప్రశాంత వాతావరణంలో అవాంఛనీయ సంఘటనలు తావు లేకుండా నిర్వహించాలని చెప్పారు. మండపాలకు విద్యుత్ ఏర్పాటుకు తప్పని సరిగా విద్యుత్ శాఖ నుండి అనుమతి తీసుకోవాలని చెప్పారు. ఎలాంటి ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు పై విద్యుత్ అధికారులు మండపాల్లో ఆడిట్ నిర్వహించాలని చెప్పారు. విద్యుత్ తీగలకు తగల కుండా ఎత్తు తక్కువ ఉండే విగ్రహాలు ఏర్పాటు చేయాలని చెప్పారు. మండపాల్లో మైక్ ఏర్పాటుకు పోలీస్ శాఖ అనుమతి తీసుకోవాలని చెప్పారు. మన జిల్లా నుండే కాకుండా ఇతర జిల్లాల నుండి నిమజ్జనానికి విగ్రహాలు వచ్చే అవకాశం ఉన్నందున యంత్రాంగం సూచించిన ప్రాంతాల్లో మాత్రమే అత్యంత భద్రత మధ్య నిమజ్జన కార్యక్రమాలు చేపట్టాలని చెప్పారు. గణేష్ నిమజ్జనానికి పకడ్బందీ ప్రణాళిక రూపొందించు కోవాలని, గణేష్ విగ్రహాలను నిమజ్జనం చేసుకునేందుకు అవసరమైన రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని చెప్పారు. నిమజ్జనం రూట్ లో అవసరమైన రోడ్డు మరమ్మత్తు పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. వినాయక నిమజ్జనానికి వినియోగించే వాహనాలను ముందస్తుగా రవాణాశాఖ అధికారి నుండి ధ్రువీకరణ తీసుకోవాలని చెప్పారు. ప్రతి గణేష్ మండపం వద్ద అవసరమైన మేర బందోబస్తు ఏర్పాటు చేయాలని, గణేష్ నిమజ్జనం సజావుగా జరిగే విధంగా కట్టు దిట్టమైన భద్రత వ్యవస్థ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. గణేష్ ఉత్సవాల సందర్భంగా భక్తిపాటలు మాత్రమే వినిపించాలని, మతాలు, వర్గాల మనోభావాలను గౌరవించాలని చెప్పారు. అధికారులు ఉత్సవ కమిటీ సభ్యులు అప్రమత్తంగా ఉండాలని, గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా ఎలాంటి రెచ్చగొట్టే అంశాల జోలికి వెళ్లవద్దని, శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ కోరారు. గణేష్ నిమజ్జనం సందర్భంగా క్రేన్లు వినియోగించాలని, గణేష్ నిమజ్జనం జరిగే ప్రదేశాలలో గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని చెప్పారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాల సహకారంతో కలిసికట్టుగా పండుగను ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని చెప్పారు. భక్తులకు అందించే స్వామి వారి ప్రసాదాల కు ప్లాస్టిక్ వస్తువులు వినియోగించొద్దని పర్యావరణ పరిరక్షణకు సహకరించాలని చెప్పారు. వ్యర్థాలు వేసేందుకు డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు. పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులను పూజించాలని, రసాయనాలు, ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో చేసే విగ్రహాలు పర్యావణానికి హాని కలిగిస్తాయన్నారు. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీలలో ఉచిత మట్టి గణపతులు పంపిణీ చేయనున్నామని, ప్రజలు మట్టి విగ్రహాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.

ఈ సమావేశంలో ఎస్పీ రోహిత్ రాజ్, భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ స%శీ%క్వర్ అదనపు కలెక్టర్ వేణుగోపాల్,డిపిఓ చంద్రమౌళి,డీఎంహెచ్ఓ భాస్కర్ నాయక్, మిషన్ భగీరథ ఈఈ తిరుమలేష్, కొత్తగూడెం, భద్రాచలం ఆర్డీవోలు మధు, దామోదర్ రావు, భద్రాచలం ఆలయ ఈఓ, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు...

## మాజీ మంత్రి.వర్యులు ముత్యంరెడ్డి 5.వర్ధంతి.వేడుక.చేగుంటలో




**సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్.03.రిపోటర్ (కొండి శ్రీనివాస్ )** మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జనహృదయ నేత,సంక్షేమ సారథి,దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర రెడ్డి 15వ వర్ధంతి,మరియు స్వర్గీయ మాజీ మంత్రివర్యులు చెరుకు ముత్యం రెడ్డి 5వ వర్ధంతి. వేడుకలు గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, కలిసి వైయస్ఆర్ చిత్ర పటానికి, మరియు చెరుకు ముత్యం రెడ్డి చిత్రపటానికి పూలమాలల వేసి ఘనంగా నివాళు లర్పించడం జరిగింది
ఈ కార్యక్రమంలో మండల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ఉపాధ్యక్షులు మసాయి పేట్ శ్రీనివాస్, యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ వెంగల్ రావు,మండల్ జనరల్ కొండి శ్రీనివాస్ ముజామిల్,ఓబీసీ అధ్యక్షులు ఆంజనేయులు,చౌదరి శ్రీనివాస్, సోమా వెంకటేష్,సీనియర్ నాయకులు, బాలిరెడ్డి, శ్రీకాంత్, నగేష్ గుప్తా, అంజగౌడ్, జగన్ గౌడ్,పరంజ్యోతి, ఉస్సమోద్దీన్, మహేష్, రాజు,తదితరులు పాల్గొన్నారు....

## మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ నాయకులు



**తల్లాడ సెప్టెంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్** :అన్నారుగూడెం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో దివంగత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా అన్నారుగూడెం గ్రామ మాజీ సర్పంచ్ మారెళ్ళ మమత హాజరై వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ మమతా మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల సంక్షేమం కోసం, వారి అభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని తెలిపారు. పేద విద్యార్థుల చదువు కోసం ఫీజు రియంబర్స్మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టి చాలామంది పేద విద్యార్థులు ఆ పథకం ద్వారా చదువుకొని నేడు మంచి ఉద్యోగాలలో ఉన్నారని తెలిపారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించాలని ఉద్దేశంతో ఆరోగ్యశ్రీని ప్రవేశపెట్టారని తెలిపారు. 108, 104 వాహనాలను తీసుకువచ్చి పేదలకు ప్రభుత్వ వైద్యని మరింత చేరువ చేశారని తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డి గారికి దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ తుమ్మలపల్లి సత్యవతి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తుమ్మలపల్లి రమేష్, కాంగ్రెస్ పార్టీ మాజీ వార్డ్ మెంబర్ మరియన్న, అగస్టీన్, రావుల గోపి గౌడ్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళలు యువకులు పాల్గొన్నారు

## శ్రీ మహంకాళి. మాత,ఫలహారం.బండి ఊరేగింపు లో.మీడియా బృదాం





**సీ కే న్యూస్ చేగుంట సెప్టెంబర్రిపోటర్ 03 (కొండి శ్రీనివాస్ )** మెదక్ జిల్లా చేగుంట లో జరిగిన శ్రీ మహంకాళి ఉజ్జయిని జాతర ఉత్సవాల్లో పాల్గొని అమ్మవారి దర్శించుకున్న చేగుంట ఎలక్ట్రానిక్, మీడియా బృందం సభ్యులు ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు వీరిని శాలువాతో సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ప్రజాపతినిది న్యూస్ రిపోర్టర్ మొజామిల్, సీకే న్యూస్ రిపోర్టర్ కొండి శ్రీనివాస్, న్యూస్ తెలంగాణ రిపోర్టర్ చౌదరి శ్రీనివాస్, తేజ రిపోర్టర్, స్టాలిన్ నర్సిములు అన్విక‌ న్యూస్ రిపోర్టర్ నాగార్జున,, శ్రావ్య న్యూస్ రిపోర్టర్, సోమా వెంకటేష్, జనం న్యూస్ ,రిపోర్టర్ అన్నం ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

## వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళులు

**తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగిన వైయస్సార్ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్ .**



**తల్లాడ సెప్టెంబర్ 2 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్**
తల్లాడ లో రింగ్ సెంటర్లో గల దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళు లర్పించారు.సందర్భంగా రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు, అభిమానులు, పెద్దలు, కార్యకర్తలు పాల్గొన్నారు .

## యాదాద్రి దర్శించుకున్న జి స్టిస్ లక్ష్మారెడ్డి



**యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ సెప్టెంబర్ 2** :ఆంధ్రప్రదేశ్ లోకాయుక్త జిస్తాస్ పిన్నింటి లక్ష్మా రేడ్డి కుటుంబ సమేతముగా యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారికి సోమవారం దర్శించుకుని ప్రత్యేక ప్రజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ ఈవో భాస్కరరావు ఆలయ మర్యాదలతో స్వాగతం తెలిపి. దర్శనం అనంతరం వేద ఆశీర్వచనాలు . తీర్థ ప్రసాదాలు ఆయల అర్చకులు అందజేశారు.

# వరద ప్రభావిత ప్రాంతాలను పరిశీలించిన మంత్రి సీతక్క ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యే కోరం కనకయ్య...

- ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంది.
- కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తాం..
- తక్షణ సహాయం కింద రేపే అర్థక అందిస్తాం...
- కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి ఎవరు అధైర్య పడొద్దు..
- రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క...



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),సెప్టెంబర్ 02,** ఎడతెరపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో బయ్యారం మండల లోని ఏజెన్సీ ప్రాంతాలైన అల్లిగూడెం, కంబాలపల్లి గ్రామంలో వరద ప్రభావిత ప్రాంతాలను సోమవారం రాష్ట్ర పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క మరియు మహబూబాబాద్ ఎంపీ పోరిక బలరాం నాయక్,ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య సందర్శించారు.ఈ సందర్భంగా సీతక్క మరియు బలరాం నాయక్, కనకయ్య మాట్లాడుతూ గత రెండు మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా సామాన్య ప్రజలు ఇబ్బందులు పడకుండా జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని ఎవరు అధైర్యపడవలసిన అవసరం లేదని, వర్షాల కారణంగా కూలిపోయిన ఇండ్ల స్థానంలో ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని, తక్షణ సహాయం వెంటనే అందిస్తామని, జిల్లాలో భారీ వర్షాల నేపథ్యంలో ఇప్పటికే కలెక్టరేట్ లో ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వచ్చిన సమస్యలను వెంటవెంటనే పరిష్కరించడం జరుగుతుందని వారు తెలిపారు.అలాగే బ్రిడ్జి లో నిలిచిపోయిన చెత్త చేదరాన్ని వెంటనే తొలగించాలని సంబంధిత అధికారులకు ఆదేశాల జారీ చేశారు. పర్యటనలో పీ ఏ సీ ఎస్ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి,జిల్లా పార్టీ కార్యదర్శి ప్రవీణ్ నాయక్, వీరారెడ్డి, మండల టౌన్ పార్టీ అధ్యక్షులు కంబాల ముసలయ్య, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్లు ప్రభాకర్ రెడ్డి, సీతారాం రెడ్డి, మాజీ ఎంపీటీసీలు శైలజ రెడ్డి, సోమేష్, లక్ష్మి గణేష్, మోహన్ జీ, మంగీలాల్, మాజీ సర్పంచ్ లు వెంకటేశ్వర్లు, ప్రసాద్, రమేష్, వెంకటపతి, తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు....

## మంత్రి ఉత్తమ్ సహకారంతో మంజూరైన బీటీ రోడ్డు వర్షానికి ధ్వంసం

రోడ్డు మధ్యలో భారీ గండ్లు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) సెప్టెంబర్ 02 :** మఠంపల్లి మండలంలోని చెన్నాయి పాలెం క్రింది తండ నుండి మంచ్య తండా వరకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో గిరిజన సంక్షేమ శాఖ నుండి బీటీ రోడ్డు మంజూరు కాగా అట్టి రోడ్డు వర్షం బీభత్సం సృష్టించడం వల్ల వేములూరు వాగు ఉధృతి భారీ స్థాయిలో ప్రవహించడం వల్ల బీటీ రోడ్డు పై నీరు చేరి మార్గమధ్యలో భారీ గండ్లు పడి పూర్తిగా కొట్టుకొని పోవడం జరిగింది.వర్షం లేకపోతే ఇంకో అతి కొద్ది రోజులలో బీటీ పోయడానికి రెడీగా ఉన్న ఆ రోడ్డు ఇప్పుడు కంకర తేలి పూర్తిగా కొట్టుకుపోవడం జరిగింది.రోడ్డు ప్రక్కన ట్రాన్స్ఫార్మర్లు కరెంటు స్తంభాలు పూర్తిగా డామేజ్ అయ్యి రోడ్డుకి అడ్డంగా పడ్డాయని మరల రోడ్డు అంచనా వేయం పెరిగే విధంగా మంత్రి దృష్టికి తీసుకువెళ్లే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు.

## వర్షానికి కూలిన గృహాలను షాపులను పరిశీలించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

- అధైర్య పడవద్దు మంత్రి ఉత్తమ్ అందరికీ న్యాయం చేస్తారు
- డిసిసి మాజీ ఉపాధ్యక్షుడు షేక్ మన్సూర్ అలీ





**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 02:** హుజూర్ నగర్ పట్టణంలో వర్షం భారీ విలయతాండం ప్రదర్శించింది ఆ ప్రభావంతో కూలిన నివాస గృహాలను షాపులను మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకులు పరిశీలించి పేదలు పడుతున్న బాధలను ఇబ్బందులను సోమవారం మంత్రి దృష్టికి తీసుకొని వెళ్లారు.

బాధిత ప్రజలతో మాట్లాడి వారికి జరిగిన నష్టాన్ని ఎదుర్కొన్న బాధలను తెలుసుకున్నారు. ఆదివారం రాత్రి హుజూర్నగర్ పట్టణంలో కురిసిన భారీ వర్షాలకు దద్దనాల చెరువుతో పాటు సుందరయ్య నగర్ ముత్యాలమ్మ గుడి ప్రాంతం శివాలయం వీధి మట్టపల్లి బైపాస్ రోడ్డు అంబేద్కర్ కాలనీ లింగగిరి రోడ్డుతండా శ్రీనగర్ కాలనీతో పాటు మున్సిపాలిటీ పరిధిలోని 28 వార్డులలో కూడా భారీ వర్షపు వరదతో చాలామంది పేదల నివాస గృహాలు చిన్నపాటి షాపులు రోడ్లు వరదతో నిండిపోయి చాలా మంది పేదల నివాస గృహాలు కూలిపోయాయని హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బాధిత కుటుంబాలను కలిసి ధైర్యం చెప్పి వర్ష ప్రభావిత ప్రాంతాల పేదలకు కూలిపోయిన నివాస గృహాలకు షాపులకు న్యాయం చేసి ఆదుకుంటారని భరోసా కల్పించారు. అధైర్య పడవద్దు అని జాగ్రత్తగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మన్సూర్ అలీ, హుజూర్నగర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు జక్కుల మల్లయ్య, నియోజకవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ సైదా, గౌడ సొసైటీ అధ్యక్షులు వల్లపు దాసు కృష్ణ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముశం సత్యనారాయణ ఉప్పల వెంకటేశ్వర్లు మోదాల సైదులు నందిగామ శ్రీను మేకల సైదులు మోదాల వెంకన్న మరియు వర్ష ప్రభావిత బాధితులు రాయల అనిల్ కుమార్ షేక్ పర్వీన్ కాలంగి నరసయ్య గోనెల వెంకటమ్మ దాసరి సుభద్ర కాలంగి సామ్రాజ్యం శీలం వెంకటమ్మ దాసరి అంజమ్మ కొత్తపల్లి సీతమ్మ పంగ పద్మ జనిగే నాగమణి జనిగ వెంకన్న షేక్ ఖాజామియా వర్ష ప్రభావిత ప్రాంతాల ప్రజలు పాల్గొన్నారు.

## భద్రాచలం లాడ్జిలను ఆకస్మికంగా తనిఖీలు చేసిన ఏఎస్పీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), సెప్టెంబర్ 02,** భద్రాచలం పట్టణంలోని పలు లాడ్జి లను భద్రాచలం ఏఎస్పీ అంకిత్ కుమార్ సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలన్నారు. లాడ్జి పరిసరాలు స్పష్టంగా కన్పించేలా తప్పని సరిగా సి. సి కెమేరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. అనుమానా స్పదులు లాడ్జిల్లో బస చేసిన సమయంలో పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. లాడ్జీ ల్లో బస చేసే యాత్రికుల వద్ద సరైన ధ్రువీకరణ పత్రాలు తీసుకోవాలని, అందరి వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని సూచించారు. చట్ట విరుద్ధంగా ఎవరికీ గదులు ఇవ్వవద్దన్నారు. అనుమానితుల వివరాలను వెంటనే తమకు తెలియజేయాలని సూచించారు. నిబంధనలు పాటించని వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## MYRON μS DYNASTY ప్రాజెక్ట్ %ఊ% బ్రోచర్ లాంచ్



**సికె న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్), సెప్టెంబర్ 02**

ప్రముఖ రియల్ ఎస్టేట్ సంస్థ మైరాన్ హోమ్స్ తమ నూతన ప్రాజెక్టు చేవెళ్ల వికారాబాద్ హైవేపై మన్నెగూడ వద్ద గల %వీ=ాచీ%'%ా ఑చీూౌశ్% ప్రాజెక్ట్ %ఊ% బ్రోచర్ లాంచ్ ను హైదరాబాదు ఫైనాన్సియల్ డిస్ట్రిక్ట్ లోని ప్రధాన్ కన్వెన్షన్ లో అతిరథ మహారధుల మధ్య ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమం ముఖ్య అతిథులుగా టాలీవుడ్ హీరోయిన్ శ్రీ లీల, మురళీమోహన్, యాంకర్ సుమ కనకాల హాజరయ్యారు.ఈ సందర్భంగా ప్రముఖ సినీ నటుడు, రియల్ ఎస్టేట్ రంగంలో అగ్రగామి అయినటువంటి మురళీమోహన్ మాట్లాడుతూ కస్టమర్లకి క్లియర్ టైటిల్, అన్ని రకాల సదుపాయాలతో కూడిన ప్లాట్లను అందిస్తున్నందుకు సిఎండి యువరాజుని అభినందించారు. సిఎండి యువరాజు మాట్లాడుతూ తమ ప్రాజెక్టు లను ఆదరిస్తున్న ప్రజలకి తన కృతజ్ఞతలు తెలిపారు. తమ మైరాన్స్ డైనాస్టీ ప్రాజెక్టు డిటిసిపి పర్మిషన్ కలిగి,100 ఎకరాలలో 14 ఎకరాలు అడ్వెంచర్ పార్క్ మరియు రిసార్ట్ ఉన్నదన్నారు. అత్యాధునిక సదుపాయాలతో వికారాబాద్ కి,అనంతగిరి హిల్స్ కి అతి దగ్గరలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి కేవలం 50 నిమిషాల ప్రయాణంలో తమ ప్రాజెక్టు చేరుకోవచ్చు అన్నారు.ధర కూడా తమ ప్రాజెక్టు సమీపంలో గల ఇతర ప్రాజెక్టులతో పోలిస్తే అతి తక్కువ ధరలో అందిస్తున్నామని తెలిపారు.

## వైఎస్ సేవలు చిరస్మరణీయం ఘనంగా వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతి



**పెబ్బేరు సెప్టెంబర్02 (సీ కే న్యూస్)** దివంగత నేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి సేవలు చిరస్మరణీయమని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ పేర్కొన్నారు.పెబ్బేరు పట్టణంలోని సోమవారం స్థానిక సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో వైఎస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రాష్ట్రానికి చేసిన సేవలను కొనియాడారు.విద్య, వైద్య రంగాలలో వైఎస్సార్ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారన్నారు.వైఎస్సార్ ఓ ప్రభంజనం అన్నారు. రాజశేఖర్ రెడ్డి నవ్వులో స్వచ్ఛత, పిలుపులో ఆత్మీయతలు వుంటాయని కొనియాడారు. మాట తప్పని, మడమ తిప్పని గుణంతో వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారని తెలిపారు. అయితే ఆ జ్ఞాపకాలు నేటికీ ప్రజల హృదయాల్లో చెరిగిపోలేదన్నారు.ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్ సాగర్,ఎస్సీ సెల్ నాయకులు గంధం రంజిత్ కుమార్, మాజీ సర్పంచులు సురేందర్ గౌడ్,రవీందర్ నాయుడు, సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య,కౌన్సిలర్ ఎల్లస్వామి,నాయకులు యుగంధర్ రెడ్డి,దయాకర్ రెడ్డి,రామిరెడ్డి, సర్వేశ్,సత్యనారాయణ,శివాసాయి,నరసింహనాయుడు,ధారపోగు వెంకటేష్,బెర్కి లక్ష్మణ్,పిట్ట నాగేంద్రం,మాజీ డైరెక్టర్ రాములు,వడ్డే అంజి, మల్లేష్ యాదవ్, తిరుపతయ్య సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు





**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),సెప్టెంబర్ 02,** ప్రజా సంక్షేమం కోసం అనుక్షణం పరితపించిన నాయకుడు దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, పేదవాడి ముఖంపై చిరునవ్వు వెలిగించడానికి నిరంతరం శ్రమించిన కార్మికుడు, జనం గుండెల్లో గూడు కట్టుకొని నిత్యం ప్రజా పూజలు అందుకుంటున్న మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి అని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కొనియాడారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సోమవారం వేపలగడ్డ లోని వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వేపలగడ్డ లో సీనియర్ కాంగ్రెస్ నాయకుల ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకల్లో పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాగా సీతారాములు మాట్లాడుతూ జలయజ్ఞం తో రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన కర్షక భగీరథుడని సర్కార్ పాలనలోనే కాదు. స్నేహంలోనూ, సాయం లోనూ వై.ఎస్. రాజశేఖర రెడ్డిది ఓ అరుదైన వ్యక్తిత్వం అని కొనియాడారు. మనుషుల గుండెల్లో చిరకాలం చెరిగిపోని సంతకం ఆయన పేరని, జన హృదయ విజేత వైఎస్ 2009లో అకాల మరణం రాష్ట్రాన్నే కాదు దేశాన్ని కుదిపివేసిందని గుర్తు చేసుకున్నారు. ఆరోగ్యశ్రీ, 108, ఉచిత కరెంటు, ఉచిత బియ్యం లాంటి ఎన్నో సేవా పథకాలను ప్రజల ముందుకు తెచ్చి అపర భగీరథుడుగా ప్రజల గుండెల్లో సుస్థిరస్థానాన్ని సంపాదించు కున్నారని కొనియాడారు. ఆయన చూపిన మార్గంలోనే కాంగ్రెస్ పార్టీ నడుస్తుందని సీఎం రేవంత్ రెడ్డి ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, సొసైటీ చైర్మన్ మండే. హనుమంతరావు, కందుల సుధాకర్ రెడ్డి, ఉడుముల శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల శ్రీనివాస్ రెడ్డి, కొప్పుల రాజశేఖర్ రెడ్డి, వై.శ్రీనివాస్ రెడ్డి,ప్రతాప్ రెడ్డి, శ్రీరామిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చిమట నాగేశ్వర రావు, నాగార్జున, కేసిరెడ్డి, అన్నపురెడ్డి శ్యాం సుందర్ రెడ్డి, పైడా ప్రసాద్, మడిపల్లి వెంకట్, బొబ్బాల వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు

**గొప్ప నాయకున్ని కోల్పోవడం తెలుగు ప్రజలకు తీరని లోటు**

**శుభోదయం యువజన సంఘం అధ్యక్షులు గాదే జయభారత్ రెడ్డి**

**పేదల గుండెల్లో చిరస్మరణీయులు వైయస్సార్**

**కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి**



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య సెప్టెంబర్ 02:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత స్వర్గీయ శ్రీ డా వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి వేడుకలు మఠంపల్లి మండల కేంద్రంలో శుభోదయం యువజన సంఘం అధ్యక్షులు గాదే జయభరత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదూరి కిషోర్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కీర్తి అంతం లేనిదనీ వారు అందించిన పరిలపాలన, ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి వారు చేసిన సేవలు తరతరాలకు ఆదర్శం అలాంటి గొప్ప నాయకుణ్ణి కోల్పోవడం తెలుగు ప్రజలకు కాంగ్రెస్ పార్టీ కి తీరని లోటు అని పేదల గుండెల్లో చరస్మరణీయులని వారి స్థానాన్ని ఎవ్వరూ భర్తీ చేయలేరనీ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు వైయస్సార్ అభిమానులు పాల్గొన్నారు.

## రంగాపురంలో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ... ఇంటింటికీ తిరిగి చెక్కులు పంపిణీ చేసిన నాయకులు



**పెబ్బేరు సెప్టెంబర్02 (సి కే న్యూస్)** పెబ్బేరు మండలం రంగాపురం గ్రామంలో ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ఆదేశాల మేరకు ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన చెక్కులను కాంగ్రెస్ నాయకులు సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య ఆద్వర్యంలో ఎస్సి సెల్ ప్రదాన కార్యదర్శి బెరికి లక్ష్మణ్,కటికల బీసన్న,పిట్ట నాగేంద్రం ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు అందజేశారు.లబ్ధిదారులు చెక్కులను అందుకున్నారు. నిధులు మంజూరు చేయించిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.చెక్కులను లబ్ధిదారులకు ఇంటివద్ద అందజేయడంపై వారు ఆనందం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సింగిల్ విండో డైరెక్టర్ పెద్దింటి చంద్రయ్య మాట్లాడుతూ...ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరేలా కృషి చేస్తామని,ఆపదలో ఉన్న అభాగ్యులకు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తుందన్నారు. నిరుపేద కుటుంబాలకు సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే మేఘారెడ్డి ఆపద్బాంధవుడయ్యారని పేర్కొన్నారు.ఆపద సమయంలో వైద్య ఖర్చుల కోసం బాధిత కుటుంబాలకు సీఎం అందజేస్తున్న సాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కార్యక్రమంలో రాజు గౌడ్,రామాంజనేయులు,ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు

## రైట్ ఛాయిస్ కిరణ్ ఆధ్వర్యంలో వెయ్యి మందికి ఆహార పొట్లల పంపిణీ



సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : రైట్ ఛాయిస్ అకాడమీ చైర్మన్ మెండెం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మున్నేరు పరివాహక ప్రాంత వరద బాధితులకు ఆహార పొట్లలను సోమవారం పంపించేశారు. పెద్దతండా, ధంసలాపురం, అగ్రహారం తదితర ప్రాంతాల్లో సుమారు వెయ్యి మందికి పైగా బాధితులకు ఆహారపోట్లలు , మంచినీటి పాకెట్లను అందించారు. జిల్లా వ్యాప్తంగా తమ అకాడమీ ఆధ్వర్యంలో బాధితులకు కావాల్సిన సహాయక చర్యలతో పాటు ఆహార పానీయాలను పంపిణీ చేస్తున్నట్లు కిరణ్ కుమార్ తెలిపారు.

## పవర్ బాయ్స్ ఆధ్వర్యంలో ఘనంగా పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి,సెప్టెంబర్ 02, భద్రాచలంలోని అశోక్ నగర్ కాలనీలో గల పవర్ బాయ్స్ అడ్డాలో సోమవారం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. పవర్ బాయ్స్ యువకులు కేక్ కట్ చేసి , ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం సినీ హీరో పవన్ కళ్యాణ్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అకాల వర్షాలకు నష్టపోయిన వరద బాధితులను ఆదుకోవాలి

- సీఎం రేవంత్ రెడ్డికి సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో వినతి
- పూర్తిగా మునిగి దెబ్బతిన్న గృహాలకు మూడు లక్షల రూపాయల పరిహారం ఇవ్వాలి
- సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం:సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ
ఖమ్మం చరిత్రలో ఎన్నడూ లేని విధంగా వరదలు నగరాన్ని ముంచెత్తాయి. నగరంతో సహా జిల్లాలో సుమారు పదివేల కుటుంబాలు నష్టపోయాయి నగరంలో వేలాదిమంది గృహాలు పూర్తిగా మునిగిపోయి కట్టు బట్టలతో మిగిలినారు. మున్నేరు పరివాహక ప్రాంతంలో పంటలు దెబ్బతిన్నాయి. సర్వం కోల్పోయిన ప్రజలకు ప్రభుత్వం అండగా నిలవాలని వారిని ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. పూర్తిగా మునిగి దెబ్బతిన్న గృహాలకు మూడు లక్షల పరిహారం ఇవ్వాలని. పాక్షికంగా దెబ్బతిన్న గృహాలకు లక్ష రూపాయలు పరిహారం ఇవ్వాలని.
వరదల్లో కొట్టుకుపోయి మరణించిన వారికి 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని.
దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 20,000 నష్టపరిహారం ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు , జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై విక్రమ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## కుటుంబ సభ్యుల నర్ధారణ ప్రక్రియను పరిశీలించిన జిల్లా అధికారి



యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట సి కె న్యూస్ సెప్టెంబర్ 2
యాదాద్రి భువనగిరి జిల్లా వ్యవసాయ శాఖ అధికారి గోపాల్ యాదగిరిగుట్ట మండలం లోని దాతరపల్లి గ్రామంలో రేషన్ కార్డు లేక రణ మాఫి కానీ రైతుల కుటుంబ సభ్యుల నిర్ధారణ ప్రక్రియను పరిశీలించారు. అనంతరం గ్రా మంలో పంటలను పరిశీలించారు. వాసలు కురుస్తున్న కారణం గా తీసుకోవలసిన జాగ్రత్తలను తెలి పారు. ఈ కార్యక్రమంలో ఏవో సుధారాణి. ఏఈఓ వీరన్ కుమార్.రైతులు పాల్గొన్నారు

## వర్షాల కారణంగా చనిపోయిన కుటుంబాలకు 5 లక్షల పరిహారం సీఎం రేవంత్ రెడ్డి





- వరదలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన సీఎం రేవంత్ రెడ్డి
- సాగర్ ఎడమ కాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టం పై ఆరా తీసిన సీఎం
- వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు కి ధన్యవాదాలు
- ప్రతిపక్షాలు బురద రాజకీయాలు చేయొద్దు
- సీఎం రేవంత్ రెడ్డి

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) సెప్టెంబర్ 02:సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మోతే మండలంలో
సోమవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిఎన్ఆర్ గార్డెన్స్ లో వరదలపై అధికారులతో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ లతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు.ఇట్టి సమావేశంలో
జిల్లాలో జరిగిన పంట, ఆస్తి నష్టంపై అధికారుల నుంచి వివరాలను అడిగి తెలుసుకున్నారు.
సాగర్ ఎడమకాలువ తెగడం వల్ల జరిగిన పంట నష్టం పైన అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ
సూర్యాపేట జిల్లా లో 30 సెంటిమీటర్ల అతి భారీ వర్షం పడిందనీ
అధికారులు నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండి వారి సేవలు కొనసాగించారని
పంట, ఆస్తి నష్టం పైన అధికారులు ప్రాథమిక నివేదిక ఇచ్చారనీ
ప్రభుత్వం నిరంతరం మంత్రులు,ప్రజాప్రతినిధులను క్షేత్రస్థాయిలో అందుబాటులో ఉంచామని
ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా ప్రజాప్రతినిధులు, అధికారులు వెంటనే స్పందించి పూర్తి జాగ్రత్తలు తీసుకున్నారనీ
ఖమ్మం, నల్లగొండ పరిస్థితి పైన ప్రధాని మోదీ, అమిత్ షా, రాహుల్ గాంధీలకు జరిగిన విపత్తులపై వివరించి సాయం కోరాననీ
వర్షాల కారణంగా చనిపోయిన వారి కుటుంబాలకు 5 లక్షల పరిహారం అందించడం జరుగుతుందని
పశువులు చనిపోతే 50 వేల సాయంపంట నష్టం జరిగితే ప్రతి ఎకరానికి పదివేల సాయం ఇళ్లు కోల్పోయిన వారికి ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తామని
సూర్యాపేట కలెక్టర్ కు తక్షణ సాయంగా ఐదు కోట్లు మంజూరు చేయడం జరిగిందని
పాఠశాల సెలవులపైన జిల్లా కలెక్టర్ల కు నిర్ణయాధికారం వారికే ఉంటుందని
వరద బాధితులకు సాయం చేయడానికి ముందుకు వచ్చిన మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడికి ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు
అమెరికాలో ఉండి ఒకాయన ట్విట్టర్ లో పెడుతున్నాడు%ఇంకో ఆయన ఫాంహౌస్ లో ఉన్నాడనీ
వరద సమయంలో బురద రాజకీయాలు చెయ్యొద్దని
బెయిల్ కోసం 20మంది ఎమ్మెల్యేలతో ఢిల్లీ వెళ్లారు కానీ వరద బాధితులను పరామర్శించరు.
మంత్రులంతా క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్నారు.
మూడు రోజుల నుంచి నిద్ర లేకుండా నేను సమీక్ష చేస్తున్నానని
వరదల సమయంలో కేంద్రం వైపు చూడకుండా రాష్ట్ర ప్రభుత్వం ఎస్ డి ఆర్ ఎఫ్ ను ప్రారంభించు కుంటున్నమని
జరిగిన నష్టాన్ని పరిశీలించడానికి ప్రధాన మోదీ ని ఆహ్వానించామని
రాష్ట్రంలో ఐదు వేల కోట్ల నష్టం జరిగిందని ప్రాథమిక అంచనా వస్తున్నాయనీ
తక్షణమే కేంద్రం రెండు వేల కోట్లు కేటాయించాలని కోరుతున్నమని
కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి , బండి సంజయ్ ని రాష్ట్రానికి నిధులు తీసుకువచ్చేందుకు పని చేయాలనీ
రాజకీయాలకు ఇది సమయం కాదు అని అన్నారు. ఇట్టి కార్యక్రమంలో రఘువీర్ రెడ్డి వేం నరేందర్ రెడ్డి తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల శామ్యూల్ టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలంగాణ పర్యాటక అభివృద్ధి కార్పోరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి మరియు ఉన్నత అధికారులు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## శ్రావణమాసం అమావాస్య సందర్భంగా భక్తిశ్రద్ధలతో సామూహిక లక్ష దిల్వార్చన కార్యక్రమం




సి కే న్యూస్ :సెప్టెంబర్ 2:శ్రావణమాసం ముగింపు,

షాద్ నగర్ శ్రీ శివ మారుతి శ్రీ వీరభద్ర శ్రీఅయ్యప్ప స్వామి దేవాలయంలో
పాల్గొన్న స్థానిక ప్రజలు

సోమావతి అమావాస్య సందర్భంగా పట్టణంలోని శ్రీ శివమారుతిగీతా అయ్యప్ప మందిరం శ్రీ వీరభద్ర స్వామి దేవాలయంలో సామూహిక లక్ష బిల్వార్చన పూజా కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.అంతకు ముందు స్వామివారికి విశేష పంచామృతాభిషేకాలను వైభవంగా నిర్వహించారు.సామూహిక లక్ష బిల్వర్చన కార్యక్రమంలో వందలాది మంది భక్తులు పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. ప్రతినెల అమావాస్య రోజున స్వామివారికి విశేష పూజా కార్యక్రమాలను అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, శ్రీ వీరభద్ర స్వామి భక్త బృందం తెలిపారు. ఈ యొక్క భక్తి కార్యక్రమంలో అశేషమైన భక్తజనం పాల్గొన్నారు...


## వైయస్సార్ వర్ధంతికి ఘన నివాళి:దద్దాల

సికె న్యూస్ ప్రతినిది:దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 15 వ వర్ధంతి సందర్భంగా చెక్పోస్ట్ వద్ద గల వైయస్సార్ విగ్రహానికి ఇన్చార్జి దద్దాల నారాయణ యాదవ్ పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైయస్సార్ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు పేద ప్రజలకు అందించారని అన్నారు అలానే వారి తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి సారధ్యంలో వాటి కొనసాగింపుగా మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు జగన్మోహన్ రెడ్డి అందించారని అన్నారు నేడు కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలను తుంగలో తొక్కిందని అన్నారు జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలను రెట్టింపుగా ఇస్తామని ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేసిందని అన్నారు 2029 ఎన్నికల్లో రాష్ట్రంలో వైసీపీ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు కనిగిరి నియోజకవర్గం లోను వైసీపీ శ్రేణులు అందరూ కలిసికట్టుగా పనిచేసే కనిగిరి నియోజకవర్గం లో వైసీపీ ని విజయపథంలో నడిపి విజయాన్ని జగనన్నకు కానుక ఇవ్వాలని ఆయన అన్నారు.ఈ సందర్భంగా వైసీపీ నాయకులు శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్లు రాచపూడి మాణిక్యాలరావు పి డి సి సి బ్యాంక్ మాజీ చైర్మన్ ప్రసాద్ రెడ్డి జడ్పిటిసిలు గుంటక తిరుపత రెడ్డి,చప్పిడి సుబ్బయ్య, మడతల కస్తూరి రెడ్డి,లక్ష్మీకాంతం ఓకే రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ లు సరితా రెడ్డి, చింతగుంట్ల సాల్మన్ రాజు,ఎస్టీ సెల్ కనిగిరి నియోజకవర్గ నాయకులు కటికల వెంకటరత్నం, సింగిల్ విండో మాజీ చైర్మన్లు సూరసాని మోహన్ రెడ్డి, కాకర్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ తిరుపతిరెడ్డి సర్పంచులు గోన జేమ్స్ గోవిందరెడ్డి స్వర్ణ ఏడుకొండలు రెడ్డి సీనియర్ నాయకులు ఒమేగా రామిరెడ్డి గట్ల విజయభాస్కర్ రెడ్డి మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి మండల పార్టీ అధ్యక్షులు బొర్రా రెడ్డి,యక్కండి శ్రీనివాసులు, ఆదినారాయణ రెడ్డి ఎస్సీ నాయకులు గురు ప్రసాద్,సురసాని లక్ష్మీనరసారెడ్డి,గొబ్బెల్ల శ్రీను,ఎంపీటీసీ నాగేశ్వరరావు,సర్పంచి తాతపూడి సురేష్ ఎస్సీ నాయకులు తాతపూడి నాని,సేవాదళ్ నాయకులు శ్రీహరి రెడ్డి,సీనియర్ నాయకులు సిద్ధారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసిన వేములపల్లి మండల పార్టీ అధ్యక్షుడు



సీకే న్యూస్ వేములపల్లి సెప్టెంబర్ 2:
బంగాళాఖాతంలో ఏర్పడినటువంటి అల్పపీడనం ద్వారా కురిసిన భారీ వర్షాల వల్ల నష్టపోయిన ప్రజలను



పరామర్శించడానికి సూర్యాపేట జిల్లా మోతే మండలానికి విచ్చేసినటువంటి రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డిని సోమవారం వేములపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మాలి కాంతారెడ్డి కలవడం జరిగింది

## హెలీండా పై పొంగులేటి... స్కూటీలో ఆర్ ఆర్ ఆర్

### - ఖమ్మం రూరల్ వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన
### - బాధితులకు అండగా ఉంటామని భరోసా

సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ : హెండా యూనికార్న్ ని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నడుపుతూ.... స్కూటీలో ఆర్ ఆర్ ఆర్ వెనకాల కూర్చుని ఎడతెరిపి లేకుండా రెండు రోజుల పాటు కురిసిన వర్షాలకు అతలకుతాలమైన ఖమ్మం రూరల్ మండల వరద ప్రభావిత ప్రాంతాల్లో సోమవారం ఉదయం పర్యటించారు. మండలంలోని నాయుడుపేట, జలగంనగర్, సాయి ప్రభాత్ నగర్ -1,2, టెంపుల్ సిటీ, పెద్దతండా, కరుణగిరి, రాజీవ్ గృహకల్ప ప్రాంతాలను సందర్శించారు. బాధితులను ఓదార్చారు. కొంతమంది మహిళలు వారి ముందు తమ గోడును వెళ్లబోసుకున్నారు. ఖచ్చితంగా బాధితులందరినీ ఆదుకుంటామని, ఏ ఒక్కరికి ఇబ్బందులు కలిగించబోమని మంత్రి పొంగులేటి బాధిత కుటుంబాలకు భరోసా ఇచ్చారు.



# సమంత-ఉర్ఫీజావేద్ మధ్య ఫ్రెండ్ షిప్!



ఉర్ఫీ జావేద్ పరిచయం అవసరం లేని పేరు. నటి కాకపోయినా అంతకు మించిన పాపులారిటీని సోషల్ మీడియాలో కలిగి ఉంది. వింతైన దుస్తుల్లో తానో బ్రాండ్ అని ప్రూవ్ చేసుకుంది. ఇదే అమ్మడికి నెట్టింట విపరీతమైన ఫాలోయింగ్ తెచ్చి పెట్టింది. అలాగని ఈ భామ ఓర్రీలా సెలబ్రిటీల్లో ఫేమస్ కాలేదు. ఓర్రీ నటుడు కాకపోయినా బాలీవుడ్ సెలబ్రిటీలందరితో మంచి స్నేహం ఉంది. మరి అలాంటి ఉర్ఫీతో సమంత స్నేహం చేస్తుందా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. సమంత తనకు మంచి ఫ్రెండ్ అంటూ ఉర్ఫీ విషయాన్ని రివీల్ చేసింది. ఫాలో కర్ లో యార్ షోలో ఈ విషయాన్ని చెప్పింది. %-%బాలీవుడ్ నుంచి నాకు ఎలాంటి స్నేహితులు లేరు. కానీ ఇటీవల సమంత వర్చువల్ స్నేహితురాలు అయింది. %ూశ్రీంశీ =ముఎ% - అల్లు వారి సంస్థ.. మొత్తం ప్లాన్ ఛేంజ్! ఇద్దరం ఇన్ స్టా గ్రామ్ స్నేహితులం. ఆమెకి నావీడియోలు నచ్చితే గనుక తన స్టోరీస్ లో అప్లోడ్ చేస్తుంది. దీని వెనుక మరో ఉద్దేశం ఉందని నేను అనుకోను. ఎందుకంటే ఆమె నాకు నిజమైన మద్దతు అందిస్తుంది. మొత్తానికి ఉర్ఫీజావేద్ కి సమంత రూపంలో మంచి స్నేహితురాలు దొరికిందనొచ్చు. ఉర్ఫీ క్రియేటివ్ డిజైనర్ దుస్తుల్లో ఎంతో ప్రత్యేకతని కలిగి ఉంది. కానీ బాలీవుడ్ నటీమణులు ఎవరూ ఆమెకు ఇంతవరకూ మద్దతివ్వలేదు. తొలిసారి సమంత ఆమె ప్రతిభను గుర్తించి తన ఖాతాల్లో పోస్ట్ చేయడం ద్వారా మరింత ఐడెంటిటీ దక్కింది. ఆరకంగా ఉర్ఫీ జావేద్ కి అమ్మడు చాలా పెద్ద సహాయం చేసినట్లే. అంతే మంచి హృదయంతో ఉర్ఫీని సినిమాలకు కూడా ప్రమోట్ చేస్తే బాగుంటుందంటూ నెటి జనులు అభిప్రాయపడుతున్నారు.



రష్మిక మందన్న యొక్క అందమైన మ్యాగజైన్ ఫోటోలు



శార్వరి యొక్క అద్భుతమైన ఫ్యాషన్ చిత్రాలు

## ట్యాగ్ కాదు.. బాధ్యత : త్రిప్తి డిమ్రి



%యానిమల్ సినిమాతో ఓవర్ నైట్ క్రేజీ హీరోయిన్‌గా మారిన త్రిప్తి డిమ్రి.. 'బ్యాడ్ న్యూజ్' సినిమాతో గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకొచ్చింది. ఇందులో విక్కీ కౌశల్‌తో త్రిప్తి చేసిన రొమాంటిక్ సాంగ్ కారణంగా.. ఓపెనింగ్స్ బాగున్నప్పటికీ, సినిమాకు మాత్రం మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చింది. ఇక 'యానిమల్'తో నేషనల్ క్రష్‌గా గుర్తింపు తెచ్చుకున్న త్రిప్తి.. అలా పిలవడం గురించి ఇటీవల ఓ ఇంటర్వ్యూలో స్పందించింది. ఆ ట్యాగ్ విషయంలో తాను ఎంతో సంతోషంగా ఉన్నానని చెప్పింది. అయితే దాన్నొక ట్యాగ్‌గా మాత్రమే కాకుండా.. అభిమానుల ప్రేమగా చూస్తున్నానని, అది ఓ నటిగా తనపై మరింత బాధ్యతను పెంచిందని చెప్పిందామె.

ఇక కెరీర్ ప్రారంభించి ఏడేళ్లు పూర్తవడం పట్ల ఆమె సంతోషం వ్యక్తం చేసింది. గొప్ప నటీనటులు, దర్శకులతో పనిచేసే అవకాశం వస్తుందని అప్పట్లో తాను ఊహించలేదని చెప్పింది. "ఫస్ట్ మూవీ తర్వాత అదృష్టం ఉంటే రెండో సినిమా ఛాన్స్ రావొచ్చు అనుకున్నానే తప్ప యాక్టింగ్‌ను సీరియస్‌గా తీసుకోలేదు. అలాంటి టైమ్‌లో 'లైలా మజ్ను' ఆడిషన్‌లో పాల్గొన్నా. ఆ తర్వాతే యాక్టింగ్‌పై ఫోకస్ పెట్టా. నటనలో శిక్షణ తీసుకున్నా. దాంతో ప్రేక్షకులు కూడా నా నటనతో కనెక్ట్ అవుతున్నారు" అని త్రిప్తి డిమ్రి చెప్పింది.